TIMES OF VARTHA (28-04-24)F_times of varha main (13-2).qxd 4/28/2024 5:47 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 28 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 288 | పేజీలు 09 | వెల : 6/-


## అభ్యర్థుల అనుచరుల మధ్య

# అధిపత్య పోరు...

- కుదిరిన సంధి ఇకనుండి సిపిఐ (ఎం), కాంగ్రెస్ భాయి భాయ్
- ఎన్నికల సమరంలో మిగిలింది మూడు ప్రధాన పార్టీ అభ్యర్థులే?
- బిజెపి, బీఆర్ఎస్‌లో మండల కమిషన్ కులాల వారీగా ఆధిపత్య పోరు?
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేని బీజేపీ అభ్యర్థి కుల సమీకరణాలతో సీనియర్ల మద్దతు పొందగలరా?
- బిఆర్ఎస్ అభ్యర్థి నేపథ్యం కుల సమీకరణాలే.. నియోజకవర్గాల వారిగా క్యాడర్ సమీకరణాలు జరిగేనా?

9లో..

## బీజేపీ దేశానికి, రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు..

8లో..



- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

## మెదక్ జిల్లాలో సీక్రెట్‌గా గంజాయి అమ్మకాలు



8లో..

- లక్షల విలువైన సరుకు పట్టివేత..
- కేసులు నమోదవుతున్న ఆగని రవాణా..
- చాక్లెట్ల రూపంలో గంజాయి అమ్మకాలు

## బిడ్డకు బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్

# లోపాయికారీ ఒప్పందం

- మోదీతో ఫైనల్స్
- అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్స్ మాత్రమే: సీఎం రేవంత్‌రెడ్డి
- ఇప్పుడు పాకిస్తాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి... బీజేపీ నేతలు
- తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు
- మతం పేరుతో రాజకీయం చేస్తున్నారు.. ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారు
- సోషల్ మీడియా కార్యకర్తలు అలర్ట్‌గా ఉండాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

'రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్తాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. బీజేపీ నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్య నేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిది. దీన్ని మీరే కాపాడుకోవాలి. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలి. 14 ఎంపీ సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలి. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి బీఆర్ఎస్ నేతలు వచ్చారు. బిడ్డ కవిత బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారు..' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో, ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో జరిగిన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ 'పదేళ్ల పాలనలో మోదీ, కేసీఆర్ దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకున్నారు. దేశంలో రిజర్వేషన్లను రద్దు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత కీలకం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని బీజేపీ చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు. బ్రిటిష్ జనతా పార్టీగా మారింది. బ్రిటిష్ వాళ్ల మాదిరిగానే మోదీ దేశాన్ని దోచుకొనేందుకు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు. ఏళ్ల తరబడి కులగణన జరగడం లేదు. దీంతో బీసీలకు జనాభా లెక్కల ప్రకారం దక్కాల్సిన లబ్ధి దక్కడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కులగణన జరిగితేనే రిజర్వేషన్ కల్పించడం సాధ్యమవుతుంది..' అని రేవంత్ అన్నారు.

### జహీరాబాద్ స్థానం బీజేపీకి తాకట్టు

'లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు. అదెలా సాధ్యం? ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా?

మిగతా 9లో..

## రైతుబంధు రేవంత్ అబ్బ జాగీరా..?..

### ఐదేకరాలకే ఇస్తవా?

- అక్కరకు రాని సుట్టం బీజేపీతో ఫాయిదా లేదు ..
- పాలమూరుకు మోదీ 25 పైసలు కూడా ఇయ్యలే
- బీజేపీ, కాంగ్రెస్‌కు ముస్లింలు బుద్ధి చెప్పాలె..
- ఆ 2 పార్టీలకు కర్రుకాల్చి వాతపెట్టే సమయమొచ్చింది
- నాగర్‌కర్నూల్ బస్సు యాత్రలో కేసీఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణ ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్‌తోనే పంచాయితీ పడిందని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఎక్కడైనా పాలోళ్లకు పంచాయితీ పడితే గట్టిగా నిలబడేందుకు ఒక పంజును ఏర్పాటు చేసుకుంటారని, ఇప్పుడు తెలంగాణ ప్రజలకు.. కాంగ్రెస్‌కు జరిగే పంచాయితీలో మీ పంజుగా కేసీఆర్ కొట్లాడతాడని అభయమిచ్చారు. అందుకు తగిన ఎంపీల బలాన్ని ఓటు ద్వారా తనకు ఇస్తే అసమర్థ కాంగ్రెస్‌కు కాత్రుకాల్చి వాతపెడతానని, హామీలన్నీ నెరవేర్చేలా వారి మెడలు వంచుతానని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలోని ఉయ్యాలవాడలో రోడ్‌షోలో కేసీఆర్ మాట్లాడారు. నేడు బీఆర్ఎస్ ఆవిర్భవించిన గొప్ప రోజు అని, తెలంగాణ రాష్ట్రానికి శంకుస్థాపన జరిగిన



రోజు అని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ విడిపోతే తప్ప బాగుపడదనే ఉద్దేశంతో సరిగ్గా 23 ఏండ్ల క్రితం పిడికెడు మందితో, గుండె ధైర్యంతో, ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించిన రోజని పేర్కొన్నారు. ఉద్యమంలో భాగంగా అనేక సార్లు నాగర్‌కర్నూలు వచ్చినట్టు గుర్తు చేసుకున్నారు. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' ఏదో ఒకటి తేల్చాలని ఆమరణ దీక్షకు పోతే తనను ఖమ్మం జైలులో వేశారని పేర్కొన్నారు.

**ఆ గౌరవం పాలమూరుకే**

తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. ఆ గౌరవం ఎప్పటికీ పాలమూరుకే ఉంటుందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణలో పదేండ్లపాటు కోడి తన పిల్లలను సాదుకున్నట్టుగా సాదుకున్నట్టు తెలిపారు. 50 ఏండ్ల కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల పాలనలో పాత మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా రాలేదని, తాను ఐదు కాలేజీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

**రోజుకు పదిసార్లు పోతున్న కరెంటు**

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒక్క ఏడాదిలోనే కరెంటును బాగుచేసి, 24 గంటల కరెంటు ఇచ్చామని కేసీఆర్ తెలిపారు. ఇప్పుడు తరచూ కరెంటు

మిగతా 9లో..

## రేవంత్‌రెడ్డివి ఆపదమొక్కులు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఎ కెటిఆర్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేందుకు ఆపద మొక్కులు మొక్కుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఎ కెటిఆర్ ధ్వజమెత్తారు. ఇచ్చిన మాట నిలుపుకోలేని అసమర్థ నాయకుడు రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఒట్లను వింటున్న దేవుళ్లు భయంతో పారిపోతున్నారని విమర్శించా రు. తెలంగాణ భవన్‌లో శనివారం కెటిఆర్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కెటిఆర్ పేర్కొన్నారు. తాను ఇంఛార్జ్‌గా ఉన్న దగ్గర ఓడిపోతే పరువు పోతుందని రేవంత్ రెడ్డి ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారని ఆరోపించా రు. కాంగ్రెస్ పార్టీ నాయకులవి చిల్లర, ఉద్దెర మాటలు అని విమర్శించారు. ప్రభుత్వం చెప్పిన పథకాలకు సంబంధించి ఇప్పటి దాకా ఒక్క రూపాయి కూడా ఎవరి ఖాతాలోకి చేరలేదని, రూ. 500 బోనస్, రూ. 4 వేల పెన్షన్, రైతు కూలీలకు రూ. 12 వేలు, కౌలు రైతులకు రైతు భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వీటిలో ఏ ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదన్నారు. ప్రజలందరికీ కాంగ్రెస్ చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని అర్థమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలంతా మళ్లీ మోసపోకుండా జాగ్రత్త పడాలని కోరారు. ఆగస్ట్ 15న రుణమాఫీ అని మరోసారి రైతులను మోసం చేసే పని పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు అని పేర్కొన్నారు. నేతి బీరకాయలో నెయ్యి ఉండని తీరుగానే రేవంత్ రెడ్డి మాటల్లో నిజాయితీ ఉండదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన పార్టీకే రేవంత్ రెడ్డి కట్టుబడి లేడు అని, ఆయన ఏ సవాలుకి కట్టుబడి ఉన్నాడో చెప్పాలని అడిగారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు..జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు అని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రేవంత్‌రెడ్డి మోసం పార్ట్ 1 ఎంచుకున్నారు..ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల కోసం మోసం పార్ట్ -2 మొదలు పెట్టారని కెటిఆర్ విమర్శించారు.

రేవంత్ రెడ్డి కచ్చితంగా బిజెపిలో చేరతారు. కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేది సచ్చేది లేదని కెటిఆర్ వ్యాఖ్యానించారు. అందుకే దేవుడి పైన ఒట్లు పెడుతూ ప్రజలను మోసం చేసే పని పెట్టుకున్నారని చెప్పారు. ఒక పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకోవటం చిన్న విషయం కాదు అని పేర్కొన్నారు. ఉద్యమకారులు గొప్ప పరిపాలకులు కాలేరు అని అరుణ్ జైట్లీ అన్నారని, కానీ ఆ మాట తప్పని కెసిఆర్ నిరూపించి చూపించారని తెలిపారు. 14 సంవత్సరాల పాటు ఉద్యమం చేసి తెలంగాణ సాధించామని, పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణకు సేవ చేశామన్నారు. కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కరెంటు కోతలు, తాగునీటి కష్టాలు లేని కెసిఆర్ పరిపాలనే మళ్లీ కావాలని అనుకుం టున్నారని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరం సంపూర్ణంగా బిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిందని, కాంగ్రెస్, బిజెపిలను పూర్తిగా తిరస్కరించిందని చెప్పారు.

### ఎంపి సీట్ల కేటాయింపులో సామాజిక సమతూకం

లోక్‌సభ సీట్ల కేటాయింపులో బిఆర్ఎస్ సామాజిక సమతూకాన్ని పాటించిందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్,బిజెపిలు మాత్రం సామాజిక సమతూకం పాటించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. తాము అం దుబాటులో ఉన్న 12 సీట్లలో ఆరు సీట్లు అంటే 50 శాతం బిసిలకే కేటాయించామని చెప్పారు. తమ పార్టీ కేటాయించిన సీట్లతో సుదీర్ఘకాలం ఉద్యమం చేసిన నాయకులతో పాటు పార్టీకి పనిచేసిన నాయకులు, బిసిలు, దళితులు, గిరిజనులు ఇలా అన్ని వర్గాలు సంతృప్తిగా ఉన్నాయని తెలిపారు.

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-04-2024


## ఎంసిఎంసి కేంద్రాన్ని సందర్శించిన పరిశీలకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్మి, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రాజేష్ మీనా లు శనివారం పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నిక సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పనితీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, ఎంసిఎంసి కమిటీ సభ్య కార్యదర్శి ఎన్. పద్మశ్రీ, నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

# బిజెపి రిజర్వేషన్లు తొలగించే కుట్ర చేస్తోంది

**అరవింద్ చక్కర కర్మాగారం ఎందుకు పునః ప్రారంభించలేదు**

**దేశంలో 55 లక్షల అప్పును 168 లక్షల కోట్లకు పెంచడమేనా ప్రగతి అంటే**

**కవితను ఓడించినట్టే అరవిందును ఓడించేందుకు రైతులు నిర్ణయించారు**

**రాష్ట్రంలో కేసీఆర్ ను మార్చినట్టే కేంద్రంలో మోడీని మార్చేస్తారు**

**ముత్యాల సునీల్, క్రిష్ణ రావు నాయకులతో కలిసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎం పి అభ్యర్థి జీవన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్లను తొలగించే కుట్ర చేస్తుందని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్న అరవిందు బోధన్ లో మూతపడిన చక్కర కర్మగారాన్ని ఎందుకు పునః ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు. రైతుల కోసం నేను చేసిన కృషి కన్పిస్తుందని, విద్యుత్ ఓల్టేజ్ సమస్యలు వచ్చినప్పుడు, ధాన్యం మద్దతు ధర, ధాన్యం సేకరణలో ఏ సమస్య ఉత్పన్నం అయినా పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డ్ ఏర్పాటు తెస్తామని, ఎర్ర జొన్న కుమద్దతు ధర కల్పిస్తామని లేని పక్షంలో రాజీనామా చేస్తామని చెప్పిన అరవింద్ మాటకు ఐదేళ్లు గడిచాయన్నారు. 66 పరిశ్రమలు పునః ప్రారంభించామని అరవింద్ చెబుతున్నారని, చక్కర కర్మాగారం ఎందుకు పునః ప్రారంభించలేదన్నారు. పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ అది ఎక్కడ ఏర్పాటు చేస్తారో స్పష్టత ఇవ్వలేదన్నారు. రైతులను మళ్లి మభ్యపెట్టేందుకు పసుపు బోర్డు పేరిట మరోసారి ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అయితే జాతీయస్థాయిలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే చక్క ర కర్మాగారం పునః ప్రారంభించడం మా బాధ్యత అని ఆయన అన్నారు. పసుపు బోర్డు విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వచ్చి, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తాం. అదేవిధంగా చరణ్ సింగ్ రైతాంగాన్ని ఆదుకోవాలని రుణమాఫీ చేసిన ఘనత ఆయనదని గుర్తు చేశారు. కానీ రైతులకు రుణ మాఫీ చేసేందుకు మోడీ చలించడం లేదన్నారు. బడా వ్యాపారస్తులకు సుమారు రూ. 16లక్షల కోట్లు మాఫీ చేశారని, రైతులను ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. యూపీఏ పాలనలో లక్ష రుణ మాఫీ చేశామన్నారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు ధర్నా చేస్తున్నా బిజెపి పట్టించుకోవడం చాలా బాధాకరమన్నారు. రైతులను పట్టించుకోకుండా బిజెపి పెట్టుబడి దారీ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. అలాకాకుండా కాంగ్రెస్ పార్టీ రైతులకు ప్రతినిధ్యం వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా వరికి ప్రత్యామ్నాయంగా చక్కర కర్మాగారం పునః ప్రారంభం కోసం మంత్రి వర్గ సంఘం ఏర్పాటు చేశారని, రాబోయే ఏడాది పునః ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించేందుకు యూ పీ ఏ పాలనలో సోనియా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపొందించి ఉపాధి కల్పిస్తే మోడీ ఏటా నిధులు కేటాయింపు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి, ఎరువుల ధరలు పెంచి పెట్టుబడి ఖర్చులు పెంచి రైతులకు ఆర్థిక భారం మరింత మోపారని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో బ్యారెల్ డాలర్ ధర 105 ఉన్నప్పుడు పెట్రోల్ ధరలు 70 ఉంటే ప్రస్తుతం బ్యారెల్ ధర 70 ఉంటే పెట్రోల్ ధర రూ. 110 ఉందని గుర్తు చేశారు. 55 లక్షల కోట్ల అప్పును పదేళ్ల కాలంలో కేవలం మోడీ రూ. 113 లక్షల కోట్ల అప్పు చేసి రూ. 168 లక్షల కోట్లకు పెంచారన్నారు. ఇదేనా మీరు సాధించిన. ప్రగతి అని నిలదీశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, 20 కోట్ల ఉ ద్యోగాలకు గాను కేవలం 7 లక్షలు మాత్రమే భర్తీ చేశారన్నారు. విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనాన్ని తీసుకు వచ్చి 15 లక్షలు నిరుపేదల ఖాతాలో వేస్తామని చెప్పి వేశారా అని నిలదీశారు. పెద్దనోట్ల రద్దుతో బ్లాక్ మని నీ వైట్ మనిగా మార్చారన్నారు. ఎలెక్టోరల్ బాండ్లతో బిజెపి క్విడ్ ప్రోకో కు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అరవింద్ గత ఎన్నికల్లో బాండ్ రాసిచ్చి రైతులను మభ్య పెట్టారని మరోసారి గుర్తు చేశారు. 2019లో కవితను ఓడించడం లక్ష్యంగా ఓడించిన పట్టుదలతో రైతులు అరవింద్ ను కూడా ఓడించాలని పట్టుదలతో ఉన్నారన్నారు. అరవింద్ వైఫల్యాలు ఎత్తి చూపుతున్న విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నది కాబట్టి చక్కర కర్మాగారం తెరుస్తాం అని ఆయన నమ్మకం కల్పించారు. ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో రైతుల గురించి మాట్లాడిన యూట్యూబ్ చూస్తే తెలుస్తది చూడు అన్నారు. అరవింద్ ఎప్పుడైనా రైతుల గురించి పార్లమెంట్ లో మాట్లాడారా అని, నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా ఎందుకు చెయలేదని ప్రశ్నించారు. తిరుపతికి వెళ్ళే రైలును కనీసం ఆర్మూర్ వరకు పొడిగించలేని రాష్ట్రంలో అత్యంత అసమర్థ నాయకుడు అరవింద్ అని అన్నారు. మతపరంగా రిజర్వేషన్ కల్పించే అవకాశం లేదని, అరవింద్ కు అది కూడా తెలియక పోతే నేను ఏమి చెప్పాలన్నారు. బిజెపి ముస్లింలను బూచిగా చూపిస్తూ రిజర్వేషన్లు తొలగించే కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ ను మార్చినట్లు మోడీ నీ కుడా మర్చుతరు అని జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట లోగల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండా ఎగురవేశారు. ముందుగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ మాజీ శాసన సభ్యుడు బిగాల గణేష్ గుప్తా, నగర మేయర్ దండు నీతూ కిరణ్ తో కలిసి తెలంగాణ తల్లికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, నగర మేయర్ శ్రీమతి దండు నీతూకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్, కొత్తూర్ లక్ష్మారెడ్డి, ధర్మపురి, ఎనగందుల మురళి, చింతకాయల రాజు, గంగమని, నీలగిరి రాజు, తడకల్ శ్రీను, కరిపే రాజు, తెలంగాణ శంకర్, ఈ. శంకర్, శ్రీనివాస్ గౌడ్, బారీ, రేసు హన్మాండ్లు, దిల్ రాజ్ సింగ్, చోటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనుకుల్ల పనిచేయాలి

**ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి.**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.





ప్రతి కాంగ్రెస్ కార్యకర్త,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డి గెలుపు కోసం, సైనికుల్లా పనిచేయాలని అన్నారు నందిట్ కేంద్రములోగల సాయిబాబా ఫంగ్షన్ హాల్లో కాంగ్రెస్ కార్యకర్తల నిద్దేశించి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ని వినయ్ కుమార్ రెడ్డి అన్నారు.జీవన్ రెడ్డి వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన మంచినేత, వారిని గెలిపించుకుంటే మన నిజామాబాద్ పార్లమెంట్ కి, నియోజకవర్గానికి, వ్యక్తిగతంగ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోసిస్తాడని అన్నారు .ప్రతి బూతులో ముఖ్య నాయకులు అందరూ కూడా పనిచేసి అత్యధిక మెజార్టీ తో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపులో భాగం కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి, ఎంతోమంది కాంగ్రెస్ వైపు వస్తున్నారని,పాత వారందరు కూడా ఎక్కువ మొత్తంలో పనిచేసి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు.అంతకు మునుపు కొత్తపల్లి,గుంజలి, చికిలి, గ్రామాలలో ఉపాది హామీ కూలీలతో కలిసిాంగ్రెస్ అభ్యర్థి గెలుకోసం కృసి చేయాలని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో 4 అమలు పరిచామని,రెండు గ్యారటీలు ఎంపీ ఎన్నికల తరురువాత అమలు పరుస్తామని తెలియజేశారు. కార్యక్రమములో ఈయనతోపాటు, సిద్ధిపేట కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,నందిపేట్ మండల అధ్యక్షులు మందమహిపాల్, డొంకేశ్వర్ మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి, మాక్లూర్ మండల అధ్యక్షులు రవిప్రకాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్,చింరాజ్ పల్లి సొసైటీ ఛైర్మెన్ బొంకం గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్య పాలన సాగుతుంది**

**ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలుస్తాడు**

**పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పార్టీని ప్రస్తుతం ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధన కోసం చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గత తొమ్మిదేళ్లుగా తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉ ంచారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు మళ్ళీ మార్పు కోరుకుంటున్నారు అంటే పాలన ఎలా ఉందో తెలుస్తుందన్నారు. ఒకవైపు నీళ్లు లేక పంటలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించుకునే నాధుడు కరువయ్యాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నీ నియమించడం భారీ మెజార్టీతో గెలుస్తాడు అనేది శుభసూచకం అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు సాధిస్తే ప్రస్తుతం దొంగల రాజ్యం ఏలుతుందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణ్ లక్ష్మి, రైతు బోనస్ ఇవ్వడానికి చేత కాదు గాని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎందుకు పోగొట్టుకున్నామని బాధపడుతున్నారు అని అన్నారు. మళ్లీ సారే రావాలి.. కారే కావాలని, గల్లీ గల్లీలో, మండలాల్లో, గ్రామాల్లో మళ్ళీ ఊపు అందుకుంటుందన్నారు. ఏ లక్ష్యానికి అయితే తమ పార్టీ ఆవిర్భవించిందో ఆ లక్ష్యాన్ని ఒక్కొక్కటిగా గుర్తు చేసుకుంటూ తెలంగాణలో ఏ ఒక్కరికి కూడా సమస్యలు లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నం అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణం లెక్కచేయకుండా ఉద్యమం చేసి అన్ని వర్గాలను కలుపుకొని ఏక తాటిపై నడిచి ఉద్యమాన్ని నడిపించిన ఘనత కెసిఆర్ ది అని మరోసారి గుర్తు చేశారు. ప్రజల్లో మార్పు మొదలైందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రస్తుతం లేరని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ పండగ వాతావరణ లో జరుపుకుంటున్నారన్నారు.వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థులను ప్రతి ఒక్కరిని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నిజామాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, నగర మేయర్ దండు నీతూ కిరణ్, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, సుజిత్ సింగ్ ఠాగూర్, సత్య ప్రకాష్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సీర్ప రాజు, ఏనుగదుల మురళి, కరపే రాజు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ ఆపరేటర్ ను విధులు నుంచి తొలగించాయాలి...

**రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు..**




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ఎం.ఎల్.ఎస్. పాయింట్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్ ను విధుల నుండి తొలగించాలని రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని గంజిలో గల ఎం.ఎల్.ఎస్.పాయింట్ ఎదుట రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు సమాచారం లేకుండా, వారి వేలిముద్రలు లేకుండా సమయపాలన పాటించకుండా ఎప్పుడు పడితే అప్పుడు సిబ్బంది తమ ఇష్టానుసారంగా రేషన్ బియ్యం పంపించి డీలర్లకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సరైన తూకం వేయకుండా బియ్యాన్ని పంపిస్తున్నారని తెలిపారు. బియ్యం తూకం గురించి డాటా ఎంట్రీ ఆపరేటర్ ని ప్రశ్నిస్తే తిరిగి అతను రేషన్ డీలర్ల నే ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. డాటా ఎంట్రీ ఆపరేటర్ ను విడుదల నుండి తొలగించాలని గత రెండు రోజుల క్రితమే జిల్లా పౌరసరఫాల శాఖ మేనేజర్ కు వినపత్రం అందించడం జరిగిందని, కానీ ఇప్పటివరకు అతనిపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తగిన విచారణ జరిపి వెంటనే డాటా ఎంట్రీ ఆపరేటర్ ను విధుల నుంచి తొలగించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రేపటి నుండి పంపిణీ చేసే రేషన్ బియ్యం సరైన తూకం వేసి పంపాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో వచ్చే నెల నుండి బియ్యం పంపిణీ నిలిపివేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మండల అధ్యక్షులు శ్రీనివాస్, పరశురాం, రమాకాంత్, కిరణ్, సనాపటేల్, దాసు ఉన్నారు.

## జోరుగా పార్లమెంటు ఎన్నికల ప్రచారం...

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డి మెండోరా మండల దూదిగాం గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా పనికి ఆహార పథకం కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను బట్టి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గారిని గెలిపించాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఓటర్లను కోరినారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.ప్రజల కోసం పోరాడే వ్యక్తినే నేను కూడా వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తిని మహిళలంతా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరీనారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యం రెడ్డి మాజీ మండల్ ప్రెసిడెంట్ రాజారెడ్డి.గ్రామాల కాంగ్రెస్ యువ నాయకులు చందు జాన్ బాబు బాలు సుమో రాజేశ్వర్ నేల లింగన్న వరిగడ్డి రవి ధనరాజ్ పోచంపాడు మాజీ సర్పంచ్ రమేష్ రఫీ మాజీ ఎంపిటిసి సుభాష్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఐల్ శ్రీనివాస్ పాల్గొన్నారు...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-04-2024


# సింగరేణిలో బలపడుతున్న సిఐటియు

**భారీగా చేరుతున్న యువ కార్మికులు**

**నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటం**

**ఎస్సిఈయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల అనంతరం ఏరియా తోపాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బలపడుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. శనివారం ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి ఏరియా కార్యదర్శి ఆధ్వర్యంలో పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులకు యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం యూనియన్ గని పిట్ కమిటీని ఎన్నుకొని, గని మేనేజర్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ, సిఐటియు గత కొంతకాలంగా సొంతింటి కలపై కార్మికులకు అవగాహన కల్పిస్తూ, పోరాటం చేస్తూ, చివరకు ప్రభుత్వం చేత సైతం ప్రకటన చేసే విధంగా కృషి చేసిందని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటంతో పాటు ఇతర అంశాలపై కార్మికులకు కల్పిస్తున్న అవగాహనను గమనించి, పలువురు కార్మికులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సింగరేణి వ్యాప్తంగా కార్మికులు యూనియన్ లో చేరుతున్నారని తెలిపారు. జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం యాజమాన్యం ఇవ్వకపోవడంతో పలు కార్మిక సమస్యలు పెండింగ్లో ఉ ంటున్నాయని, వెంటనే గెలిచిన యూనియన్ కు గుర్తింపు పత్రం ఇవ్వాలని లేనిపక్షంలో అన్ని యూనియన్లతో చర్చలు నిర్వహించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సిఐటియు చేస్తున్న పోరాటాలన్ని నేడు ఒక్కొక్కటిగా పరిష్కారానికి ముందుకు వస్తున్నాయని కార్మికులు గమనించాలని కోరారు. యువ కార్మికులు సిఐటియులో భారీగా చేరుతున్నారని వివిధ ఏరియాల్లో శిక్షణ తరగతులను సైతం నిర్వహించి, వారిని మరింత చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. సందర్భం గని కార్మికులు జీవన్ గుర్రాల.మహేష్, అల్లి రమేష్, డి కుమార్, జి శివ, విద్యాసాగర్, శివ యూనియన్లో చేరగా, వారికి యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం యూనియన్ గని నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. గని నూతన పిట్ కార్యదర్శి గా బుద్దె సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా దనిశెట్టి సురేష్, ఆర్గనైజర్ గా విద్యాసాగర్, కోశాధికారి గా అనిల్, షిఫ్ట్ ఇంచార్జీ లుగా నామాని సురేష్, పంబాల హనుమంతు, కనకం రమేష్, సేఫ్టీ సభ్యులుగా నాగరాజు, శివకుమార్, రాజ్ కుమార్, నరసయ్య, రమేష్, మహేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, ఆర్గనైజర్లు భేతి భరత్, కల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బిఆర్ఎస్ ఎంపీ బాజిరెడ్డి గెలుపు కోసం**

**మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ప్రచారం**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ దిగాల అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 26వ డివిజన్ అప్నా బజార్ వద్ద నుంచి శివాజీ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ ప్రజలు టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నియమించినందున పార్టీ కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచి గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ని చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కట్, పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి ఆయన మంత్రులు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారన్నారు. నగర ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఎంతో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ నీతూ కిరణ్ శేఖర్, నగర అధ్యక్ష కార్యదర్శుడు సిర్ప రాజు, సువర్ణ, మాజీ నుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజీత్ సింగ్ ఠాకూర్, చింతకాయల రాజు, ఎనుగందుల మురళి, కరిపె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసామాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**పలుగ్రామాలలో పార్టీ సభ్యత్వం నమోదు.**





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.
మాక్లూర్ మండలములో ధర్మసామాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి కండెల సుమన్, శనివారం, మాక్లూర్ మండల కేంద్రముతోపాటు, మాందాపూర్,గోటుముకుల, కల్లడి, గుత్ప, గ్రామాలలో పర్యటించి ఓటర్ మహాశయులను,ధర్మసామాజ్ పార్టీ గుర్తు అయిన చెప్పులగుర్తుకు ఓటు వేసి, నన్ను దీవించవలసినదిగ కోరారు.అలాగే పలుగ్రామాలలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమములో ఎంపీ అభ్యర్థి కండెల సుమన్ తోపాటు డి ఎస్ పి పార్టీ మాక్లూర్ మండల అధ్యక్షులు రమేష్, నిజామాబాద్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు సాగర్, శ్రీహరి, ఆయాగ్రామాల డి ఎస్ పి పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైల్ శిక్ష




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్
మాక్లూర్ మండలములో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధించారు.మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషినల్ మేజిస్ట్రేట్ ఖదీర్,ఇద్దరికి కారాగార శిక్షవిధించినట్లు ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, గుత్పతండాకు చెందిన ఇస్లావత్ నరేష్, మాణిక్ భండార్ గ్రామానికీ చెందిన మగ్గిడి ప్రకాష్ లకు, రెండురోజుల కారకార శిక్ష విధించారని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడిపే ఎంతటి వారైన చట్టరిత శిక్షలు తప్పవని ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి అరవింద్‌కు భారీ మెజారిటీ అందించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు మద్ధతుగా బోధన్ పట్టణంలోని పలు వార్డులలో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు భారీ మెజారిటీ అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి కోరారు. ముందుగా పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రధాన కార్యదర్శులు వాసు, ఆర్విండ్, సందీప్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, సీనియర్ నాయకులు ప్రభాకర్ చారి, ధర్మ, సింధి విజయ్, గుంత గంగాధర్, శివకుమార్, కలికోటి కృష్ణా, భూమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన డా.కోట రాంబాబు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
కోదాడ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో బోనకల్ మండలం గోవింధాపురం గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు ఆరుగురు మరణించగా ఒకరు గాయాలతో ఖమ్మం లోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలి అని కోరారు.రోడ్ ప్రమాదంలో గాయపడిన అల్లిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనిగల్ల నాగేశ్వరరావు కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు విద్యులను అడిగి తెలుసుకొని వారికి ధైర్యం కల్పించారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
ఈ నెల 30న ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ జహీరాబాద్ పార్లమెంట్ లోని ఆందోల్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సభకు సన్నాహకంగా అన్ని మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించారు. ఇందులో భాగంగా చందూర్ మండల కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకు తిరుగుతుంటే ప్రతీ ఒక్కరూ దేశం కోసం మోడీ - మోడీ కోసం మేమంతా ఉన్నాం అంటూ జెండాలు, కండువాలకు అతీతంగా, గుండె నిండా నరేంద్రమోడీ ఉన్నాడు అంటూ రాజకీయాలకు అతీతంగా అనూహ్యమైన స్పందన వెల్లువెత్తుతున్నదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇది చూస్తూ ఉంటే దేశం మొత్తంతో పాటు తెలంగాణలో కూడా నరేంద్రమోడీ నేతృత్వంలో సునామీ రాబోతుందని స్పష్టమవుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాడిశెట్టి విఠల్, బాన్సువాడ అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీనివాస్, బాన్సువాడ అసెంబ్లీ బీసీ మోర్చా అధ్యక్షుడు నాగం సాయిలు, ప్రధాన కార్యదర్శులు గణేష్ సింగ్, చరణ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింలు, జహీరాబాద్ పార్లమెంట్ ఐటీ వింగ్ కో కన్వీనర్ సుమంత్ రెడ్డి, ఐటీ సెల్ మండల అధ్యక్షుడు సాయి భవాని, బూత్ అధ్యక్షుడు అంజి, బన్నీ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి, పాల్దె శ్రీనివాస్, రవీందర్, సర్దార్, మహేష్, కృష్ణమూర్తి, గాండ్ల శ్రీనివాస్, అర్కల శ్రీనివాస్ రెడ్డి, శివకిరన్, దామోదర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే విద్యాశాఖ బలోపేతం

**మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి..**



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్
కాంగ్రెస్ ప్రభుత్వంతోనే విద్యాశాఖ బలోపేతం అవుతుందని, ప్రభుత్వ ఉద్యోగులు, ఉ పాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణానికి విచ్చేసిన మోహన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉద్యోగ, ఉ పాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. బకాయి ఉన్న డిఏ లను చెల్లిస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సంగయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు మురహరి, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రావు, కోశాధికారి సాయిలు, అసోసియేషన్ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## యంచ చెక్ పోస్టును పరిశీలించిన అబ్జర్వర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ
జిల్లా సరిహద్దు ప్రాంతమైన నవీపేట మండలంలోని యంచ వద్ద కొనసాగుతున్న చెక్ పోస్ట్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు డీ.ఎం. నెప్జీ శనివారం తనిఖీ చేశారు. చెక్ పోస్టు వద్ద చేపడుతున్న తనిఖీల తీరును పరిశీలించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎంత మొత్తంలో అక్రమ నగదు, వస్తువులు, మద్యం నిల్వలు స్వాధీనం చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. పోలింగ్ కు సమయం సమీపించిన దరిమిలా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నందున గట్టి నిఘా కొనసాగించాలని అబ్జర్వర్ సూచించారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం రవాణా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని నిఘా బృందాలతో పాటు సంబంధిత అధికారులకు హితవు పలికారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులున్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్
మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముజీబ్ ద్దిన్ మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భవించి 23 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాయి రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సారెడ్డి, బసవయ్య, పోతిరెడ్డి, బాబు, రమేష్ తదితరులు ఉన్నారు.



# బిజెపి ప్రభుత్వాన్ని ఓడిద్దాం

### ప్రభుత్వ రంగాలను,రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో ప్రజాధనం వృధా

### కాళేశ్వరం ముంపుకు బీజేపీ, బిఆర్ఎస్ లే కారణం

### సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
జగనన్న పార్లమెంట్ ఎన్నికల్లో మన తత్వ బిజెపి పార్టీని ఓడించి,ఇండియా కూటమిలోని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ,మే 13న పార్లమెంటు ఎన్నికల్లో గత పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికే ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తు వస్తుంది.మళ్ళీ గెలిస్తే సింగరేణి సంస్థను ఆధాని, అంబానీ కంపెనీగా మార్చే కుట్రలకు పాల్పడుతుందని అన్నారు.అదేవిధంగా ఎల్ఐసి, ప్రభుత్వ బ్యాంకులను ప్రయివేట్ పరం చేయబోతుంది.భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు కోసం ప్రయత్నం చేస్తుంది. అధికారంలోకి వస్తే నల్లధనానంత బయటకు తీసి ప్రతి ఒక పేద కుటుంబానికి రూ.15 లక్షల రూపాయలు చెల్లిస్తామని చెప్పింది. నేటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పింది. గడిచిపోయిన 10 ఏండ్లలో ఒక ఉద్యోగం ఇవ్వలేదు. బిఆర్ఎస్,బిజెపి కలిసే కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు.వీరి తప్పుడు ఆలోచన విధానాల మూలంగా మంచిర్యాల పట్టణంతో పాటు అనేక మండలాలు, గ్రామాలు ప్రతి ఏటా నీట మునిగి పోయి కోట్లాది రూపాయలు ప్రజలు నష్టపోయారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగి పోయిన ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. లాంటి దురదృష్టం పద్ధతుల అవలంబిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ను కూడా ప్రజలు ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను మంచిర్యాల జిల్లా ప్రజలు ఓట్లేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నేతకాని కుల సంఘం నేతలు, మాల మహానాడు నాయకులు, పలు కుల సంఘాల నాయకులు వెంకటస్వామి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.

## ద్విచక్రం వాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**
ద్విచక్ర వాహనం పై అతి వేగంగా వెళ్తు అదుపుతప్పి కిందపడి యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళితే.. చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన పద్దం దిలీప్ శనివారం తన ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వెళ్తున్న సమయంలో కుక్క సడన్ గా అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి కిందపడ్డాడు.. దీంతో అతనికి గాయాలయ్యాయి. దిలీప్ కు హెల్మెట్ లేకపోవడంతో తలకు సైతం తీవ్ర గాయాలయ్యాయి.. ఆసుపత్రి పరిసరాల్లో ప్రమాదం జరగడంతో హుటా హుటిన మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా గాయపడ్డ వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించి. కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రమాదానికి కారణమైన వ్యక్తి హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదం తీవ్రస్థాయిలో ఉందన్నారు.. ఎంతోమంది హెల్మెట్ భారంగా భావించి ఉపయోగించడం లేదన్నారు. ఈ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఆమె సూచించారు.. ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది అశోక్, ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

## మాజీ సర్పంచ్ మల్లపెల్లి సావిత్రమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన

### ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్**
సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సావిత్రమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రముఖ రెడ్డి, సిపిఐ నాయకులు చిలువేరు అంజయ్య,కాంగ్రెస్ నాయకులు ఉప్పల వెంకటేష్,ఉప్పల నాగరాజు,బద్దుల యాదగిరి, శంకర్,వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమకి సంపూర్ణ మద్దతు



### లాయర్స్ ఫోరం అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్,హైకోర్టు న్యాయవాదులు

**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**
సంస్థాన్ నారాయణపురం రాష్ట్ర వ్యాప్తంగా అనేక మైనటువంటి కేసులని ఒక హైకోర్టు న్యాయవాదిగా పరిష్కరిస్తూనే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో వాటా కోసం చట్ట సబలు చట్టాలు చేయడంలో న్యాయవాదులు కూడా కీలకపాత్ర పోషించాలని చట్టాలను రక్షించే వ్యక్తిగా పనిచేస్తున్న ప్రజలకు అవసరమైన చట్టాలను నేర్పించే పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక కావాలని భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కి లాయర్స్ పురం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని నాగుల శ్రీనివాస్ యాదవ్ లాస్పురం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు తెలియజేశారు.అదే విధంగా యువకుడు బడుగు బలహీన వర్గాల చెందిన కురుమ గొల్ల సామాజిక వర్గం లోని సామాన్య కుటుంబం నుంచి వచ్చిన నిజాయితీపరుడు సమాజానికి సేవ చేయాలనే తపన ఉన్న వ్యక్తి నర్రి స్వామి కుర్మ కి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి భువనగిరి నియోజకవర్గం లోని ప్రజలందరూ ఆశీర్వదించగలరని కోరుకుంటున్నామన్నారు. ఎంపీ అభ్యర్థి నర్రి స్వామి మాట్లాడుతూ నా ఎన్నిక కోసం ప్రచారంలో పాల్గొన్న ప్రతి న్యాయవాద సోదరునికి కృతజ్ఞతలు అన్నారు. భువనగిరి పార్లమెంట్లో ఎంపీ అభ్యర్థి ఉన్న ఏకైక న్యాయవాదిని నేనే కాబట్టి పార్లమెంటు పరిధిలో ఉన్నటువంటి న్యాయవాదులే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి న్యాయవాద సోదరులందరూ మద్దతు తెలియజేయడం చాలా సంతోషకరం ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క న్యాయవాది సోదరునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ హైకోర్టు న్యాయవాదులు భీమ్ రావు, సత్యనారాయణ, సాయిబాబా యాదవ్ ఓం ప్రకాష్ యాదవ్, సుదర్శన్ నేత,మహేష్ బాబు, అనేకమంది న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్**
బిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు, రజక సంఘం ప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

### కాంగ్రెస్ పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో

### మంత్రులు పొంగులేటి, తుమ్మల




**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**
లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగాలోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు.కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లోకాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం. పీ .పీ .వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులను సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్**
ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అంతంపల్లి గ్రామ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో సొసైటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం సొసైటీ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోపు పాఠశాలల పూర్తి చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
మండలంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శనివారం మండలంలోని బొక్కలుగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.అనంతరం మండలం లోని బొక్కలగుట్ట, శంకర్ పల్లి, చిర్రకుంట, సారంగపల్లి, పొన్నారం, మామిడిగట్టు గ్రామ పంచాయతీలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరుగుదొడ్లు, సంపు నిర్మాణం, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించి, మే 31లోపు పనులు పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సీసీ పరిపూర్ణ చారి, సంబంధిత విఓ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
28-04-2024



# మైనంపల్లి సమక్షంలో భారీగా కాంగ్రెస్‌లో చేరిక

**చల్మెడ చెప్పట ముత్యం రెడ్డి అధ్యక్షతన భారీ సమావేశం**

**వివిధ పార్టీల నుండి వచ్చిన వారిని కండువా ఆహ్వానించిన ఎమ్మెల్యే**

**పార్టీలో చేరిన వివిధ మండల నాయకులు**

**పాల్గొన్న దేవాదాయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్





మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో మున్నూరు కాపు సంఘంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి సమక్షంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వెయ్యి మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ నుండి, బిజెపి పార్టీ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని నిజాంపేట మండలానికి సంబంధించిన నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రతి ఒక్కరిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా అభివృద్ధి పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కూడా కాకుండానే అభివృద్ధి చేయడం లేదంటూ ఆరోపణలు చేస్తున్నారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మండిపడ్డారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో మున్నూరు కాపు సంఘంతో పాటు పలు కుల సంఘాలకు చెందిన సుమారు 1000 మంది కార్యకర్తలు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మైనంపల్లి రోహిత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సమావేశంలో మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే మెదక్ జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించానని, నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని నిరుపేదల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు రాష్ట్రంలో మొత్తం బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీఉప సర్పంచ్ తుమ్మల రమేష్. మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, బొమ్మని శ్రీనివాస్, బొమ్మని నరసయ్య, ఆకుల సిద్ధ రాములు, పూసల నర్సింలు, రెడ్డి యాదగిరి,పల్లె బుచ్చయ్య,పల్లె గంగయ్య, బ్యాగరి రాజయ్య, కాకి లక్ష్మణ్, తుడుం దేవరాజు, రాగుల బాలరాజు, సాకలి ఎల్లయ్య, సాకలి ముత్తయ్య,సంఘంలో భైరయ్య, భారీ ఎత్తున ఇతర పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో అక్కపల్లి అబ్బా రెడ్డి, నంద్యాల ముత్యం రెడ్డి, గడ్డం బాపురెడ్డి, బొమ్మని శీను, గ్రామ వార్డ్ మెంబర్లు, బొమ్మని కిష్టయ్య, కర్ణాకర్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నందిని భట్టి విక్రమార్కతో సమావేశమైన మహంతి అర్జున్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని భట్టి విక్రమార్క ను శనివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంతి అర్జున్ కుమార్ హైదరాబాద్ ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నందిని భట్టి విక్రమార్క మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని, రాష్ట్రంలో 15 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలా ప్రచారం నిర్వహించాలని,దేశానికి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా టీంలుగా ఏర్పడి, ప్రచారం చేయాలని సలహా సైతం అందజేశారన్నారు. నందిని భట్టి విక్రమార్క సూచించిన సలహా మేరకు యువజన కాంగ్రెస్ ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటుందని అర్జున్ స్పష్టం చేశారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులను చేయవద్దు

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని కొంతమంది బడా వ్యాపారస్తులు పట్టణ మార్కెట్ ప్రాంతంలోని రిచ్ క్లాత్ దుకాణం సమీపంలో గల విద్యుత్ స్తంభాన్ని ముందుకు రోడ్డు మీదకు వేయాలని చూస్తున్నారని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని,ప్రజలకు ఇబ్బంది కలిగించే పనుల నిర్వహించవద్దని పలువురు వ్యాపారస్తులు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారుస్తులు మాట్లాడుతూ, ఆ స్థలంలో ఇప్పటికే రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచుగా ప్రమాదాలు సైతం అవుతున్నాయని తెలిపారు. విద్యుత్ స్తంభాన్ని ముందుకు తీసుకు రావడం వలన ట్రాఫిక్ సమస్య మరింత అధికమయ్య అవకాశం ఉండటంతో పాటు చిరు వ్యాపారస్తులకు సైతం ఇబ్బంది కలుగుతుందని వివరించారు. ప్రజలు , చిరు వ్యాపారస్తుల సమస్యపై సానుకూలంగా స్పందించి, ప్రజలు ఇబ్బంది కలిగించకుండా, విద్యుత్ స్తంభాన్ని యధావిధిగా ఉన్న చోటనే ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీష్ సిబ్బంది అవగాహన కల్పించారు శనివారం మండల కేంద్రం లో జరిగిన అవగాహన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో విపరీతమైన తప్పుడు ఫోన్ కాల్స్ వస్తున్నాయని వాట్స్ యాప్ లో బ్యాంక్ వారు మాట్లాడుతూ న్నట్లు ఫెక్ కాల్స్ రావడం తో గందర గోళం లో పడోద్దని అటువంటి వారిని ఎవరు నమ్మవద్దని బాంక్ సమాచారం కోసం ఎవరి స్వంత ఎకౌంట్ కలిగిన బ్యాంక్ కు వెళ్ళి పూర్తి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు గ్రామాలలో డ్రగ్స్ గంజాయి లాంటి విక్రయాలు జరిగిన వాడకం చేస్తున్న సమాచారం అందించి సహకరించాలని కొరారు రోడ్ల పైన విచ్చల విడిగా మద్యం చేవించ వద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వీర స్వామి యువ రాజు నాగయ్య భాస్కర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



భిక్కనూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఎనిమిదో తరగతికి చెందిన రవళి ఎనిమిదవ తరగతికి చెందిన నిరీక్షణ ఆదివారం జరిగే రాష్ట్రస్థాయిలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ వారు రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలను కామారెడ్డి జిల్లా అథ్లెటిక అసోసియేషన్ వారు నిర్వహించడం జరిగింది. అట్టి పోటీలలో 800 మీటర్ల లో రవళి గోల్డ్ మెడల్ సాధించింది, మరియు 100 మీటర్ల పరుగు పందెంలో నిరీక్షణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని పిడి నరసింహారెడ్డి తెలిపారు, ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందున పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీనాథ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అధికారులు

**- నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా పోలింగ్ కేంద్రాలకు వాల్ రైటింగ్**

**- కొత్త శోభను సంతరించుకున్న పోలింగ్ కేంద్రాలు**

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త



త్వరలో జరగబోనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చంద్రుగొండ మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. విద్యుత్, ఫర్నిచర్, నీటి వసతి, మూత్రశాలలు, వృద్ధులు, దివ్యాంగులు, కొరకు ఏర్పాటు చేసిన ర్యాంపులను పరిశీలించారు. అలాగే నూతనంగా ఓటు హక్కు పొందిన యువతను ఆకర్షించే విధంగా పోలింగ్ కేంద్రాల ఎదుట ఉన్న గోడలపై వాల్ పెయింటింగ్ తో అద్భుత చిత్రాలను వేయించారు. ఓటు హక్కు విలువలు గురించి, ఓటర్లకు తెలిసే విధంగా వాల్ పెయింటింగ్ తో రాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇప్పటికే పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో బిఎల్వోల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఓటు రాజ్యాంగం మనం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ద్వారా సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి అశోక్, ఆర్ఐ ఎస్కే అక్బర్ బాబా, సెక్టోరియల్ అధికారి సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి కే ఉపేందర్, బిఎల్ఓ అరుణ, పంచాయతీ గుమస్తా సారయ్య,పాల్గొన్నారు.

## బస్వాపురం గ్రామంలో కంఠ మహేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ట.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలంలోని బస్వాపురం గ్రామంలో కంఠ మహేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ట పూజ కార్యక్రమంకు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన గోపి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాజహాన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలుగోన్నారు.

## ఘనంగా స్పెషల్ ఆఫీసర్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ తాళ్లూరి.జయశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా స్పెషల్ ఆఫీసర్ మల్లెల.రవీంద్ర ప్రసాద్ జన్మదిన వేడుకలు.

# బొగ్గు టిప్పర్లకు ఓవర్ లోడ్

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఓసిపి యంత్రాంగం**

**అన్ని విధాలుగా సహకరిస్తున్న ఓసిపి ప్రాజెక్ట్ అధికారి**

**ఒక్కో టిప్పర్ లారీలో 8 నుంచి 10 టన్నుల బొగ్గు అధికం**

**చోద్యంచూస్తున్న సింగరేణి అధికారులు**

**పట్టించుకోని రవాణాశాఖ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:





ఏరియాలోని కేకే ఓసీపీలో బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలలో నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్ తో బొగ్గును రవాణా చేస్తున్నారు. టిప్పర్ లారీ లోడ్ చేసినప్పుడు అధికంగా బొగ్గు లోడ్ వచ్చినచో స్థానిక డంపింగ్ యార్డ్ లో అధికంగా ఉన్న బొగ్గును డప్పు చేయాల్సి ఉండగా, ఓసీపీ యంత్రాంగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్ లారీలలో ఓవర్ లోడ్ తోనే బొగ్గు రవాణా చేయడం జరుగుతుంది. ఓసిపి ప్రాజెక్ట్ అధికారి సహకారంతోనే టిప్పర్ లారీలకు ఓవర్ లోడింగ్ చేస్తున్నట్టు సమాచారం. బొగ్గు రవాణాకు సంబంధించి సింగరేణి వ్యాప్తంగా ఒక రక మైన నిబంధనలు అమలవుతుండగా ఏరియా అధికారులు మాత్రం కోల్ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్ లారీలో పరిమితికి మించి అధిక బొగ్గును లోడ్ చేసి, రవాణా చేస్తున్నారు. సాధారణంగా 14 టైర్ల టిప్పర్ లారీకి 30 టన్నుల వరకు బొగ్గు లోడింగ్ చేసేందుకు అనుమతులు ఉండగా, అట్టి నిబంధనలను తుంగలో తొక్కి 35 నుండి 40 టన్నుల వరకు అదనంగా లోడును ఇస్తుండడం గమనార్హం. దీంతో బొగ్గు రవాణా చేసేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా కలదు. అయినప్పటికీ అధికారులు ధనార్జనే ధ్యేయంగా టిప్పర్ లారీలకు ఓవర్ లోడ్ బొగ్గును అందిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.కాంట్రాక్టర్లు అధిక లోడ్ తో బొగ్గును రవాణా చేస్తున్న, బిల్లులు చెల్లించేటప్పుడు, సమీక్ష సమావేశాలప్పుడు లారీల ట్రిప్పులకు, వచ్చిన టన్నేజి లకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సింగరేణి ఉన్నత అధికారులు,అడిట్ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం.

### నిబంధనలు బేఖాతరు

సింగరేణి సంస్థ వెలికితీసే బొగ్గులో అత్యధిక శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుండగా, మిగిలిన బొగ్గు టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేట్ కర్మాగారాలకు సరఫరా చేస్తుంటారు.బొగ్గును రోడ్డు మార్గం ద్వారా రవాణా చేసేందుకు ప్రత్యేకంగా కోల్ కాంట్రాక్టర్ లను యాజమాన్యం టెండర్ లు పిలిచి, బొగ్గు రవాణా చేసేందుకు కాంట్రాక్టర్లకు ఇస్తుంది. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సింగరేణి,ప్రభుత్వ నిబంధనల ప్రకారం బొగ్గును రవాణా చేయవలసి ఉంటుంది. ఈ మేరకు 14.3 టన్నుల బరువు ఉండే 14 టైర్ల టిప్పర్ లారీలో బొగ్గుతో కలుపుకొని 42 టన్నుల బరువు, 15.916 టన్నుల బరువు ఉండే 16 టైర్ల టిప్పర్ లారీలో బొగ్గుతో కలుపుకొని 47.5 టన్నుల బరువుతో రవాణా చేయాల్సి ఉంటుంది. అవసరమైతే మరో రెండు టన్నుల బొగ్గును అధికంగా రవాణా చేసుకునే వెసులుబాటు సైతం కలదు. ఈ లెక్కన 14 టైర్ల టిప్పర్ లారీలో 31 టన్నుల బొగ్గును కలుపుకొని లారీ మొత్తం బరువు 45 టన్నులు, 16 టైర్ల టిప్పర్ లారీ లో 34 టన్నుల బొగ్గును కలుపుకొని మొత్తం బరువు 50 టన్నులు వరకు వెయిటేజ్ తో బొగ్గును రవాణా చేయాల్సి ఉంటుంది. కానీ కేకే ఓసిపి నుండి బొగ్గును సరఫరా చేసే టిప్పర్ లారీలు నిబంధనలకు విరుద్ధంగా టెండర్ పొందిన కాంట్రాక్టర్ కు లబ్ధి చేకూర్చేందుకే అధిక లోడుతో బొగ్గును రవాణా చేస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. కేకే ఓసిపి నుండి ప్రతీ రోజు ఆర్కేపి సిహెచ్పి కి బొగ్గు రవాణా చేసేందుకు టెండరు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ బొగ్గును టిప్పర్ లారీల ద్వారా పరిమితికి మించి రవాణా చేస్తున్నట్లు తెలియవచ్చింది.16 టైర్ల టిప్పర్ లారీలో 40 టన్నుల బొగ్గు,అనగా టిప్పర్ బరువుతో కలుపుకొని 56 టన్నులతో రవాణా చేస్తుండగా, 14 టైర్ల టిప్పర్లో 41 టన్నుల బొగ్గుతో టిప్పర్ బరువుతో కలుపుకొని 55 టన్నులతో రవాణా చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో టిప్పర్ లారీలో సుమారు 6 టన్నుల నుంచి 10 టన్నుల వరకు అధికంగా బొగ్గును లోడ్ చేసి, రవాణా చేస్తున్నారు

### కాంట్రాక్టర్ లబ్ధి చేకూర్చేందుకే

ఏరియాలోని మిగిలిన గనులు,ఓసిపి నుండి నిబంధనల ప్రకారమే బొగ్గు రవాణా జరుగుతుండగా కేకే ఓసీపీలో మాత్రమే అధికారుల అండదండలతో సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా అధిక లోడ్ తో బొగ్గును రవాణా చేస్తున్నాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర గనులు, ఓసిపి లో నుండి బొగ్గు తరలించే టిప్పర్ లారీలో ఒక్క టన్ను బొగ్గు ఎక్కువ ఉన్నా,సదరు వాహనాన్ని తిరిగి పంపించి,ఎక్కు వగా ఉన్న బొగ్గును అన్లోడ్ చేసి,మళ్లీ వే బ్రిడ్జి వద్ద కాంటా వేశాకే రవాణాకు అనుమతి ఇస్తుండగా, కేకే ఓసిపి లో మాత్రమే అధికారులతో బొగ్గు రవాణా జరుగుతుండటంతో ఈ వ్యవహారంలో సింగరేణి అధికారుల హస్తం ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అధికలోడ్ తో బొగ్గు రవాణా జరుగుతుండగా రవాణా శాఖ అధికారులు సైతం తనిఖీలు నిర్వహించకుండా కాంట్రాక్టర్ కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా సింగరేణి ఉన్నత అధికారులు, రవాణా శాఖ అధికారులు స్పందించి, ఈ వ్యవహారంపై తగు విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా అధికలోడ్ తో బొగ్గును రవాణా చేస్తున్న కాంట్రాక్టర్ పై, అతనికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

TIMES OF VARTHA (28-04-24)F_times of varha main (13-2).qxd 4/28/2024 5:47 AM Page 6



# ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**పార్లమెంట్ నియోజకవర్గంలో**

**మొత్తం 17, 04, 867 ఓటర్లు**

**రిటర్నింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ కలెక్టర్**

**రాజీవ్ గాంధీ హనుమంతు**

**నోడల్ అధికారులతో సమావేశమైన**

**ఎలక్షన్ అబ్జర్వర్లు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లాకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, వ్యయ పరిశీలకులు డీ.ఎం.నెమ్జి, పోలీస్ శాఖకు సంబంధించిన అబ్జర్వర్ రాజేష్ మీనాలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నిజామాబాద్, జగిత్యాల జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఉన్నతాధికారులు, నోడల్ ఆఫీసర్లతో భేటీ అయ్యారు. రిటర్నింగ్ అధికారి, నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జగిత్యాల కలెక్టర్ డాక్టర్ యాస్మీన్ బాషా, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తదితరులు పరిశీలకులతో భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గాలతో పాటు, జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. మొత్తం 17,04,867 మంది ఓటర్లు ఉండగా, 944 ప్రాంతాలలో 1808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. వాటిలో నిజామాబాద్ జిల్లాలో 1,288 పోలింగ్ స్టేషన్లు, జగిత్యాల జిల్లాలో 516 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన నాలుగు పోలింగ్ పోలింగ్ కేంద్రాలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోకి వస్తాయని తెలిపారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుంచి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో రూ. 1.22 కోట్ల నగదు, రూ. 1.28 కోట్ల రూపాయల విలువ చేసే బంగారం, ఇతర విలువైన వస్తువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. 85 ఏళ్ళ పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9,878 మంది, దివ్యంగ ఓటర్లు 41,190 మంది ఉండగా, ముందస్తుగానే వారికి 12-డీ ఫారాలు అందించడం జరిగిందన్నారు. వీరిలో 85 ఏళ్ళు పైబడిన వారు 899 మంది దరఖాస్తులు చేసుకోగా వాటిలో 859 మంది దరఖాస్తులను అర్హులుగా గుర్తించామని తెలిపారు. దివ్యంగ ఓటర్లలో 1,027 దరఖాస్తులు రాగా, వాటిలో 899 మంది అర్హత కలిగి ఉన్నట్లు నిర్ధారించామని అన్నారు. ఇంటి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి ఓటును సేకరించేందుకు వీలుగా పోలింగ్ బృందాలను నియమించా మని, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుంద న్నారు. సీనియర్ సిటిజన్లు, దివ్యంగ ఓటర్లతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అత్యవసర సర్వీసులకు చెందిన వారిని కలుపుకుని మొత్తం 2,012 దరఖాస్తులు రాగా, 1,844 మంది అర్హులుగా గుర్తించబడ్డారని కలెక్టర్ వివరించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మీన్ బాషా మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నిక సందర్భంగా కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో చేపట్టిన ఏర్పాట్ల గురించి పరిశీలకుల దృష్టికి తెచ్చారు.

### ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణ

### నెలకొంది : సిపి కల్మేశ్వర్

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యం లో జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని పరిశీలకుల దృష్టికి తెచ్చారు. స్థానిక పోలీసు సిబ్బందితో పాటు మూడు కంపెనీల పారామిలిటరీ బలగాలు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నాయని, సీ.ఆర్.పీ.ఎఫ్ బలగాలతో ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహింపజేశామని సీ.పీ వివరించారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అయితే తక్షణమే స్పందించేందుకు వీలుగా క్విక్ రియాక్షన్ టీమ్ (క్యూ.ఆర్.టీ), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పాత నేరస్థులు, రౌడీ షీట్ కలిగి ఉన్న 943 మందిని బైండోవర్ చేశామని, లైసెన్సులు కలిగి ఉన్న 76 ఆయుధాలను డిపాజిట్ చేయించామని వివరించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సెంటర్, కంట్రోల్ రూంలను పరిశీలకులు సందర్శించి పనితీరును పరిశీలించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

# పోలీసులు వాహన తనిఖీ

**ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలి**

**కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్**



టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై శనివారం చంద్రుగొండ పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలు కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులు, కార్లు, బైకులు, ఇతర ప్రైవేటు వాహనాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల నియమాలని ప్రతి ఒక్కరు తప్పనిసరి గా పాటించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. సరైన ఆధారాలు చూపిస్తే తమ డబ్బును తిరిగి ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆధారాలు చూపించని పక్షంలో అట్టి వారిపై ఎన్నికల ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎ ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మన్నాన్ పల్లి చౌరస్తాలో ఘనంగా విజయచంద్ర హాస్పటల్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



మహేశ్వరం నియోజకవర్గం మన్నాన్ పల్లి చౌరస్తాలో విజయచంద్ర హాస్పటల్ ప్రారంభించడం శుభ పరిణామని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందుబాటు ధరలో అందించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం మన్నాన్ పల్లి చౌరస్తాలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన విజయచంద్ర హాస్పటల్ ను ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి హాస్పటల్ నిర్వాహకులతో కలసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బొజ్జం ప్రవీణ్ కుమార్, డాక్టర్ కోరా స్రవంతి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో విజయ చంద్ర హాస్పిటల్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈసీజీ, 2డి ఇ సి హెచ్ ఓ, అల్ట్రా సౌండ్, అన్ని రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్ష, ఎక్స్ రే తదితర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము ఇక్కడ విజయ్ చంద్ర ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

### పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ కుటుంబ పాలన

### పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికై బిఆర్ఎస్ ను గెలిపించండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన అనంతరం ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయారని, మరలా పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన తనయుడు, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త కొత్త హామీలతో ప్రజలు మభ్యపెడుతున్నారని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లు ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించి, అనంతరం బిఆర్ఎస్ నేత గాండ్ల సమ్మయ్య నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోని కాంగ్రెస్, బిజెపి పార్టీలుకు ఈ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు 2500 పెన్షన్, వితంతు పింఛన్ 4000, కళ్యాణ లక్ష్మి లక్షలు రూపాయలతో పాటు తులం బంగారం పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రస్తుత పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన, రాచరిక పాలన కాదని,పార్లమెంటు నియోజకవర్గంలో దళిత నాయకుడు లేరా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 40 వేల ఉద్యోగాలు ఇస్తానని ప్రాంత యువకులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చెన్నూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 1658 కోట్ల చెన్నూరు ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలిపివేసిందని ఆరోపించారు. కేంద్ర మంత్రులుగా పని చేసిన ఏ దళిత నాయకులు సంపాదించలేని వేల కోట్లు ఇదే కుటుంబం ఎలా సంపాదించారని వారి ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజకీయాలని వాడుకుంటున్నారని,నియోజకవర్గంలోని ప్రజలను గాలికి వదిలేస్తునారని మండిపడ్డారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సింగరేణి గనులను వేలం పాటలో పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పచెబుతున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడాలంటే పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మీ అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, గాండ్ల సమ్మయ్య ,మేడిపల్లి సంపత్, జె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఎన్నికల విధులు నిర్వహించాలి



### ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలలోని (7) అసెంబ్లీ సెగ్మెంట్ లలో ఎటువంటి లోటుపాట్లు అవాంతరాలు, పెండింగ్ లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఎన్నికల అబ్జర్వర్లు రచిత్ రాజ్, చరణ్ జిత్ సింగ్, ఉమాకాంత దృపాటీ, మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ ఎ.ఆర్.ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు తమ తమ నియోజక వర్గాల పోలింగ్ కేంద్రాల వివరాలు, మౌలిక సదుపాయాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలు, హోమ్ ఓటింగ్, 12డి ఫారాల వివరాలు, సువిధ,సీ విజిల్, 1950 కాల్సెంటర్ కంప్లైంట్స్, డిస్పోస్, బందోబస్తు, నగదు, మద్యం, జప్తు ల వివరాలపై అబ్జర్వర్లకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులు, సిబ్బంది ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతి నివేదికలను, వివరాలను పూర్తి పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఉండేలా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ మాట్లాడుతూ సీ.విజిల్ లో ఏవైనా ఫిర్యాదులు పెండింగులో ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు, చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ మాట్లాడుతూ ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి సిబ్బంది చెక్ పోస్టులలో ఎన్నికల కమిషన్ ఆదేశాలకనుగుణంగా పనిచేయాలని, చెక్ పోస్ట్ కేంద్రాల వద్ద వేసవికాలం దృష్ట్యా సరిపడా వాటర్, కుర్చీలు ఉండేలా చూసుకోవాలని, జప్తు చేసిన వాటి వివరాలను, నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని చర్యలు చేపట్టామని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక అధికారులతో అన్ని పనులు పూర్తి చేశామని, ఓటరు శాతం పెంపునకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలైన స్వీప్ రన్, రంగోలీ, ఓటరు ప్రచార రథం,18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు వినూత్న అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇతర నియోజకవర్గ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని చెక్ పోస్టులలో, పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు చిత్రా మిశ్రా, ప్రతీక్ జైన్, లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ,ఎం.డేవిడ్, ఆర్డీఓ లు,అదనపు ఎస్పీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి తండ్రి కొడుకులు మృతి

### మృతదేహాల వద్ద నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు

### ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం రాయపల్లి గ్రామానికి చెందినవారు వారి బందువుల ఇంటికి శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పిల్లల సరదా కోసం ఈత నేర్పించేందుకు వెళ్లిన తండ్రి కొడుకులు మృత్యువాత పడటంతో బందువుల ఇంట కుటుంబసభ్యుల రోదనలతో మిన్నంటాయి . ఆత్మకూరు (యం) మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ (42), సాయికుమార్ (11)మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో వారి సమీప బందువుల ఇంట్లో జరిగే ఎల్లమ్మ పండుగకు హాజరైయ్యారు. మధ్యాహ్నం సమయంలో వారి పిల్లలకు ఈత నేర్పించేందుకు వెళ్లారు ఈ క్రమంలో వారు ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నా ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య సంఘటన స్థలానికి వెళ్లి వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.. వారి కుటుంబ సభ్యుల ను ఓదార్చారు.సంఘటన ఎలా జరిగిందో తెలుసుకోని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు.వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చినారు..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-04-2024



# మెదక్ జిల్లాలో సీక్రెట్‌గా గంజాయి అమ్మకాలు

**లక్షల విలువైన సరుకు పట్టివేత.. కేసులు నమోదవుతున్న ఆగని రవాణా.. చాక్లెట్ల రూపంలో గంజాయి అమ్మకాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో గంజాయి గుప్పుమంటోంది. అక్రమార్జనకు అలవాటు పడిన కొందరు ఇతర ప్రాంతాల నుంచి ఎండు గంజాయి తీసుకొచ్చి సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో నియమించుకున్న ఏజెంట్లతో అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో కంపెనీల్లో పనిచేసే ఇతర రాష్ట్రాల కూలీలతో పాటు, స్థానిక యువకులు గంజాయికి అలవాటు పడుతున్నారు. కొందరు బానిసలుగా మారి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. గంజాయి సప్లై చేస్తున్న, అమ్ముతున్న వారిపై ఎక్సైజ్, పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా గంజాయి రవాణా, అమ్మకాలు మాత్రం ఆగడం లేదు.





## పట్టుబడిన గంజాయి..

జహీరాబాద్ సమీపంలోని రంజోల్ బై పాస్ క్రాస్ వద్ద మార్చి 31న నేషనల్ హైవే పై వాహనాలను తనిఖీ చేస్తుండగా కోటిన్నర విలువచేసే 70 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. మునిపల్లి మండలం కంకోల్ టోల్ గేటు వద్ద కోటి విలువచేసే ఎండు గంజాయి ప్యాకెట్లు పట్టుబడ్డాయి. ఝరాసంఘం మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఏప్రిల్ 2న పొలంలో పెంచుతున్న రూ.8.2 లక్షల విలువ గల గంజాయి మొక్కలను ఎక్సైజ్ అధికారులు ధ్వంసం చేశారు. హత్నూర మండల కేంద్రంలో ఫిబ్రవరి నెలలో రూ.32 లక్షల విలువచేసే ఎండు గంజాయి పట్టుబడింది. బుదేరా హైవేపై మార్చి నెలలో రూ.70 లక్షల విలువచేసే ఎండు గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు.

## మెదక్ జిల్లాలో..

రెండు నెలల క్రితం అల్లాదుర్గం మండలంలో నడిమి తండాకు చెందిన మలత్ మోతీలాల్ వ్యవసాయ క్షేత్రంలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం అందడంతో ఎక్సైజ్ సీఐ సిబ్బందితో వెళ్లి రైడ్ చేశారు. మొక్కలను స్వాధీనం చేసుకొని, నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో విజయ కుమార్ అనే మరో వ్యక్తి ఉన్నట్లు గుర్తించారు. గతంలో కూడా మోతీలాల్, విజయ కుమార్ గంజాయి కేసు నిందితులుగా ఉండి, బెయిల్ పై విడుదలై మళ్లీ గంజాయి సాగు చేపట్టారు. మూడు రోజుల కిందట కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి వద్ద గంజాయి తాగుతున్న నలుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. వారిలో ఇద్దరు మెదక్ మండలం చిట్యాల, ఒకరు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి, మరొకరు అప్పాజీపల్లికి చెందిన వారుగా గుర్తించారు. గతంలో శివ్వంపేట, చేగుంట మండలాల్లో, మెదక్ పట్టణంలో ఎండు గంజాయి, మహోహరాబాద్ మండలంలో గంజాయి చాక్లెట్లు పట్టుబడ్డాయి.

# కార్యకర్తలకు అండగా ఉంటా..

**మా కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్..**

**కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మవద్దు, నమ్మే స్థితిలో ప్రజలు లేరు**

**6 గ్యారెంటీలు 420 హామీలే**

**ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఎక్కడ ?**

**షుగర్ ఫ్యాక్టరీ సొంత డబ్బులతో తెరిపిస్తున్నవ్.. అదెటుపోయింది**

**వంద రోజుల్లో అమలు చేస్తానన్న పథకాలు ఎక్కడ?**

**నేటికీ 136 రోజులు అయింది**

**నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎక్కువ ఓట్లు వస్తే నాకు బలం**

**బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి యోగక్షేమాలకు ముందు ఉంటానని భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పరిధిలోని డిచ్ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, మాజి ఎమ్మెల్సీ వి.జి గంగాధర్ గౌడ్, ధర్పల్లి జడ్పీటిసి బాజిరెడ్డి జగన్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముందుగా బీఆర్ఎస్ పార్టీ కుటుంబ శ్రేణులకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న.. ఓడ దిగిన తరవాత బోడి మల్లన్న అన్నట్లు రేవంత్ తీరు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా అంటూ మాయమాటలు చెప్పి, ఇప్పుడు సీఎం అయ్యాక రైతుల దిక్కు కూడా చూడకుండా హైదరాబాద్ - ఢిల్లీ చక్కర్లు కొడ్తున్న మోసకారి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలు దురాశకు పోయి దుఃఖాన్ని తెచ్చుకున్నారన్నారు. కాంగ్రెస్ అబద్ధ ప్రచారాలను నమ్మి మోసపోయారన్నారు. ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ... ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కడ... మూడు పంటలకు ఇస్తానన్న రైతుబంధు ఎక్కడ... 24 గంటల కరెంటు ఎక్కడ... రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ... కాంగ్రెస్ పార్టీ 420 హామీలు.. ప్రజలకు అబద్ధం చెప్పి.. అధికారం ఎక్కారని ఆయన ఆరోపించారు. వడ్లకు అదనంగా 500 బోనస్ ఇచ్చి వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు ఇంతవరకు లేదని, స్థానికంగా ఉన్న నిజామాబాద్ ఎంపీ చేసింది శూన్యం అన్నారు. ఏ ఒక్క గ్రామానికి వెళ్లి చేసిందిలేదని, సోషల్ మీడియాలో అబద్ధ ప్రచారాలు చెప్పడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదు సంవత్సరాలు గడిచిపోయింది ఇంకా రాలేదని, సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయిస్తానన్నావ్ ఇంతవరకు పూసే లేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నాడో వచ్చినప్పుడు నిలదీయండి, ఎండగట్టండి, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, స్థానిక జడ్పిటిసి ఇంద్ర లక్ష్మి, నరసయ్య, పార్టీ సీనియర్ నాయకులు చక్కరీ కొండ కృష్ణ, ఓడెం నరసయ్య, పద్మారావు, నయీమ్ ఆఫ్షన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రలోభాలను నివారించేందుకు గట్టి నిఘా

**కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.దిలీబన్**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



ఎన్నికల్లో ప్రలోభాలను నివారించేందుకు గట్టి నిఘా ఉంచాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు దిలీబన్ పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో శనివారం పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ లోని రాయపర్తి మండలం కిష్టాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు, తొర్రూర్ మిల్క్ సెంటర్ వద్ద గల చెక్ పోస్టులను దిలిబన్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ లో తనిఖీ చేయు నిఘా సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏవైనా ఎన్నికలకు సంబందించిన డబ్బు, మద్యం, గిఫ్ట్స్ తరలించినా వెంటనే అధికారులు సీజ్ చేయాలని సూచించారు. ఎన్నికలకు సంబందించిన పోటీ చేయు అభ్యర్థులు ఖర్చులు ఎప్పటికప్పుడు జమ రిజిస్టర్ లో నమోదు చేయాలని కోరారు. అనుమతులు పొందిన వాహనాలను మాత్రమే ప్రచారానికి ఉపయోగించాలని తెలిపారు. అనుమతులు లేకుండా అభ్యర్థులు సభలు, ర్యాలీలు నిర్వహించ రాదని, నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికలు చట్టాలు అమలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ.దిలీబన్ తొర్రూర్ లోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్ లను పరిశీలించారు. గత మార్చి16 ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి నమోదు చేసిన కేసులు, బైండోవర్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, స్టేషన్ ఇంచార్జి శ్రీనివాస్, ఎస్ఐలు తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షం సురక్షితం..

**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్**



టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:



పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉందని అందుకు మరోసారి బీజేపీకి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం హన్మకొండలోని భద్రకాళి బండ్‌లో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉందని అందుకు మరోసారి బీజేపీకి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యి, వరంగల్ నగరం మరింత అభివృద్ధి చెందాలంటే మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వుకు వేసి, నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురలీధర్ గౌడ్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, సంపత్ రెడ్డి, నాయకులు నర్మేట శ్రీనివాస్, అరణ్య రెడ్డి, రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ సిఐ రామకృష్ణకు రాచకొండ సిపి రివార్డు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి (ఐపీఎస్) ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో తీసుకుంటున్న చర్యలలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి విధులలో సమర్థవంతంగా పనిచేస్తున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ హౌజ్ అధికారి జి. రామకృష్ణను నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో అభినందించి రివార్డ్ అందించారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మరింత సమర్థవంతంగా పని చేయాలని సూచించారు.ఈ సందర్భంగా హయత్ నగర్ ఇన్స్పెక్టర్ జి. రామకృష్ణ మాట్లాడుతూ రాచకొండ సిపి నుండి అభినందనలు తో పాటుగా రివార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఇక ముందు తనపై మరింత బాధ్యత పెరిగిందని తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ శాంతి భద్రతల కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ ఎన్నికలపై ఎన్నికల అబ్జర్వర్ సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సాధారణ పరిశీలకులు రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టరు హనమంతు కే.జెండగే సమక్షంలో పిఓ, ఎపిఓ, ఒపిఓల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయములో నిర్వహించబడింది. భువనగిరి జిల్లాలోని 17 మండలాలకు సంబంధించి భువనగిరి, ఆలేరు పూర్తి అసెంబ్లీ సెగ్మెంట్లు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు పాక్షిక అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 816 పోలింగ్ కేంద్రాలకు గాను పోలింగ్ విధుల నిర్వహణకు 3856 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించబడింది. ర్యాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, మ్యాన్ పవర్ మేనేజిమెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, ఇడిఎం సాయికుమార్, ఎ.ఎస్.ఓ. నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విజయం సాధించిన టిఎస్ఆర్‌జెసి బాలికల కళాశాల ముత్యాలు







టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

పోచంపాడు రోడ్డు గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు ప్రథమ ద్వితీయ సంవత్సరంలలో పరీక్ష ఫలితముల ప్రతిభను. సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ చంద్ర శేఖర్ విద్యార్థులను అభినందించారు ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 90% ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 95% విజయం సాధించినందుకు విద్యార్థుల చదువులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన కళాశాల ఉపాధ్యాయుల కృషి గురుకుల కళాశాలలో అభ్యసించిన విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని 2023- 24 సంవత్సరము రాష్ట్రస్థాయి నందు మా కళాశాల ఆణిముత్యాలు

# జాన్కంపేట్‌లో యువతి అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన చిక్కెల సహస్ర అనే యువతి కనబడడం లేదంటూ కుటుంబీకులు శనివారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.ఎడపల్లి ఎస్సై తెలిపిన వివరాల మేరకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన చిక్కెల సహస్ర అనే19 సంవత్సరాల యువతి శనివారం నుండి కనబడడం లేదని యువతి సోదరుడు చిక్కెల సంజీవ్ పిర్యాదు చేశారన్నారు.చిక్కెల సంజీవ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

TIMES OF VARTHA (28-04-24)F_times of varha main (13-2).qxd 4/28/2024 5:47 AM Page 8



# సేవాగుణం సాయిబాబాకు జన్మత ఇచ్చిన సుగుణం

**ప్రముఖ న్యాయవాది మహేందర్ రెడ్డి**

**హరిదా ఆధ్వర్యంలో సాయిబాబుకు సన్మాన సభ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పుట్టుకతో త్యాగగుణం ఉంటే తప్ప సేవా గుణంలో రాణించలేమని, ఇందూరు యువత సాయిబాబుకు అది జన్మతః వచ్చిన సుగుణమని ప్రముఖ న్యాయవాది జి. మహేందర్ రెడ్డి అన్నారు. హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘంలో జరిగిన మానవత్వానికి సత్కారం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మద్దుకూరి సాయిబాబు అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలను అభాగ్యులను సేవించడం అంటే సాక్షాత్తు భగవంతుని సేవ అని ఆ సేవలో తరిస్తుంటే సాయిబాబు ధన్యుడని ఆయన అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ సాయిబాబును సత్కరించడం అంటే మానవతా విలువలకు పట్టం కట్టడమేనని అందుకే హరిదా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆర్య సమాజ పరివ్రాజకులు ఆచార్య శ్రీశ్రీశ్రీ శ్రీధర్ ఆనంద భారతి స్వామీజీ మాట్లాడుతూ.. భారతదేశం సంస్కారాలకు వారసత్వంగా నిలిచిన వాళ్లదేనని, సేవాగుణం గల సాయిబాబు నిజమైన భారతీయతకు వారసుడని అభినందించారు. ప్రముఖ కవి ఇందూరు అన్నమయ్య వీ. నరసింహారెడ్డి మాట్లాడుతూ సాయిబాబు లోని కళా సాహిత్యం అతని సేవ గుణానికి మరింతగా రాటు దేల్చాయని, ఆయన కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఇందూర్ యువత అధ్యక్షుడు చిట్టిమిళ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ఎంతోమందిని సేవ వైపు నడిపించిన ఘనత సాయిబాబుదని కొనియాడారు. 101 అనాధ శవాలకు అంత్యక్రియలు వారి సంప్రదాయం అనుసరించి నిర్వహించిన సాయిబాబాను హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

**అందరూ సహకారంతోనే సేవలో ఉత్సాహం.. సాయిబాబు**



అనంతరం సన్మాన గ్రహీత మద్దుకూరి సాయిబాబా మాట్లాడుతూ అందరి సహకారంతోనే తాను సేవా చేయడంలో ఉత్సాహంతో ముందుకు సాగుతున్నానని తన సమాజసేవ విజయానికి సమాజమే కారణమని అన్నారు. ఇది సహకారం ఎల్లవేళలా ఉండాలని సమాజానికి, సమాజంలో ఎంతోమంది ఉత్సాహాలు నిరుపేదలు ఉన్నారని వారికి ప్రతి ఒక్కరు సేవకులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుమిలా శర్మ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, సంజీవన్ రావు, కాసర్ల నరేష్ రావు, సుజాత రెడ్డి, మద్ది గంగాధర్, అన్యం పద్మజా రెడ్డి, రేణుక, బోడ హనుమాన్లు, జి. నరసింహస్వామి, గంట్యాల ప్రసాద్, తొగర్లా సురేష్, వినయ్, సుభాష్ పద్మ, కాసుల సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివాని డాన్స్ అకాడమీ, నటరాజ నృత్యనికేతన్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, హరిదా రచయితల సంఘం తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా రాజగోపాల్ రెడ్డిని కలిసిన శక్తి సూపర్ షీ సభ్యులు

టైమ్స్ఆఫ్ వార్త-భువనగిరి:



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు క్యాంపు కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శక్తి సూపర్ షి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ పెద్దగోని మౌనిక గౌడ్, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్ లు కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళలకు ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకై శక్తి సూపర్ షి సభ్యులు సైనికులుగా పనిచేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన శక్తి సూపర్ షి నాయకురాళ్లకు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని రాజగోపాల్ రెడ్డి మౌనిక గౌడ్ కి తెలియజేశారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. మే 24వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జూన్ 4 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఫస్టియర్ స్టూడెంట్స్‌కు ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామ్ జూన్ 10న ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నారు. జూన్ 11న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామ్, 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు.

**ఫస్టియర్ టైం టేబుల్**

మే 24 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -1
మే 25 - ఇంగ్లీష్ పేపర్ -1
మే 28 - మ్యాథ్స్ పేపర్ 1ఏ, బోటని పేపర్ -1, పొలిటికల్ సైన్స్ పేపర్ -1
మే 29 - మ్యాథ్స్ పేపర్ 1బీ, జువాలజీ పేపర్ -1, హిస్టరీ పేపర్ -1
మే 30 - ఫిజిక్స్ పేపర్ -1, ఎకానమిక్స్ పేపర్ -1
మే 31 - కెమిస్ట్రీ పేపర్ -1, కామర్స్ పేపర్ -1
జూన్ 1 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ -1, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ -1
జూన్ 3 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -1, జియోగ్రఫీ పేపర్ -1

**సెకండియర్ టైం టేబుల్**

మే 24 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్ -2
మే 25 - ఇంగ్లీష్ పేపర్ -2
మే 28 - మ్యాథ్స్ పేపర్ 2ఏ, బోటని పేపర్ -2, పొలిటికల్ సైన్స్ పేపర్ -2
మే 29 - మ్యాథ్స్ పేపర్ 2బీ, జువాలజీ పేపర్ -2, హిస్టరీ పేపర్ -2
మే 30 - ఫిజిక్స్ పేపర్ -2, ఎకానమిక్స్ పేపర్ -2
మే 31 - కెమిస్ట్రీ పేపర్ -2, కామర్స్ పేపర్ -2
జూన్ 1 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ -2, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్ పేపర్ -2
జూన్ 3 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ -2, జియోగ్రఫీ పేపర్ -2

# ఎల్లో అలెర్ట్ జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాగల ఐదురోజుల్లో వడగాలులు వీస్తాయని.. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం తేమతో కూడిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఏర్పడుతాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో తేమ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అలాగే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం నుంచి బుధవారం వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

# తమ్ముడిని చంపిన అన్న

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రతి రోజు మద్యం, గంజాయి సేవించి ఇంట్లో గొడవ చేస్తున్న సొంత తమ్ముడిని అన్న హత్య చేసిన సంఘటన ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్ల కథనం ప్రకారం ఆసిఫ్ నగర్, ఫీల్ ఖానా ప్రాంతానికి చెందిన సయ్యద్‌కు నలుగురు కుమారులు. పెద్ద కుమారుడు అయుబ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, రెండో కుమారుడు పై చదువుల కోసం ఇంగ్లండ్ వెళ్ళాడు. మూడో కుమారుడు సహిద్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు, చిన్న కుమారుడు మహమ్మద్ ఫిరోజ్ (28) పనిచేయకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. రోజు మద్యం తాగి, గంజాయి తీసుకుని ఇంటికి వచ్చి ఫిరోజ్ తనకు వివాహం చేయడంలేదని సోదరులతో గొడవపడుతున్నాడు. రోజు ఇంట్లో గొడవ చేస్తుండడంతో విసుగుచెందిన సోదరుడు సహిద్ తన మిత్రుడు షానవాజ్ సహాయంతో ఏదో ఒకటి చేయాలని ప్లాన్ వేశాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి మద్యం సేవించి వచ్చిన ఫిరోజ్, సహిద్ మొబైల్ ఫోన్‌ను తీసుకుని బయటికి పారిపోయాడు. తర్వాత అర్ధరాత్రి ఇంటికి వచ్చిన ఫిరోజ్‌తో సహిద్ గొడవపడ్డారు. తర్వాత సహిద్ తన మిత్రుడు శానవాజ్ తో కలిసి మూడవ అంతస్తు పైకి ఫిరోజ్‌ను తీసుకుని వెళ్లి ఓ రూమ్‌లో ఫిరోజ్ ను రాడ్డులతో కొట్టారు. తీవ్ర గాయాలు కావడంతో ఫిరోజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. హత్య విషయం స్థానికుల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# ఐరాసలో అమెరికా, దాని మిత్రదేశాలు తీర్మానం



**వీటో చేసిన రష్యా , ఓటింగ్‌కు దూరంగా చైనా**

**అమెరికా మోసపూరిత వైఖరిని ఎండగట్టిన రష్యా**

**న్యూయార్క్:** అంతరిక్షంలో అణ్వాయుధాల మోహరింపును నిషేధిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, జపాన్ బుధవారం రాత్రి ప్రవేశపెట్టిన వివాదాస్పద తీర్మానాన్ని రష్యా వీటో చేసింది. ఓటింగ్‌కు చైనా దూరంగా ఉంది. ఈ తీర్మానానికి అనుకూలంగా భద్రతా మండలిలోని 15 సభ్య దేశాలకు గాను 13 దేశాలు ఓటు వేశాయి. ఒక్క అణ్వాయుధాలనే ఎందుకు, అన్ని రకాల ఆయుధాలపైన నిషేధం ఎందుకు విధించకూడదని రష్యా ప్రశ్నిస్తే అటు నుంచి సమాధానం లేదు. ఇందుకు సంబంధించి రష్యా ప్రతిపాదించిన సవరణను భద్రతా మండలిలో అమెరికాతో సహా ఏడు దేశాలు వ్యతిరేకించాయి. ఒక దేశం గైర్హాజరైంది. దీంతో ఆ సవరణ వీగిపోయింది. మామాలూగా ఏదైనా సవరణ ఆమోదం పొందాలంటే భద్రతా మండలిలో తొమ్మిది దేశాలు ఆమోదం అవసరం. ఈ స్థితిలో రష్యా ఆ తీర్మానాన్ని వీటో చేసింది. అమెరికా, దాని మిత్ర దేశాలు ముందుకు తెచ్చిన ఈ తీర్మానం ' అణ్వాయుధాలు తయారు చేయడం గానీ, అంతరిక్షంలో వాటిని మోహరించడం గానీ ఏ దేశమూ చేయరాదు." అని పేర్కొంటోంది. అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్ ఫీల్డు ఈ సందర్భంగా 1967 అంతర్జాతీయ ఒప్పందాన్ని గుర్తు చేశారు. ఈ ఒప్పందంలో అమెరికా, రష్యా రెండూ భాగస్వాములుగా ఉన్నాయని అన్నారు. అంతరిక్షంలో అణ్వాయుధాలను మోహరించే ఉద్దేశమేదీ తన ప్రభుత్వానికి లేదని వీటో అనంతరం రష్యా అధ్యక్షుడు పుతిన్ చేసిన ప్రకటనను ఆమె ఉదహరిస్తూ, మీరు రూల్స్ పాటించేవారే అయితే ఈ తీర్మానాన్ని ఎందుకు సమర్ధించరు? మీరు ఏదో దాస్తున్నారు. అయోమయం సృష్టిస్తున్నారు. ఇది సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పుతిన్ యాంటీ శాటిలైట్ ఆయుధ సామర్థ్యాన్ని పుతిన్ కలిగి ఉన్నాడని, అయితే అది ఇంతవరకు ఆపరేట్ చేయలేదని ఫిబ్రవరిలో వైట్ హౌస్ పేర్కొన్న విషయాన్ని లిండా థామస్ గుర్తు చేశారు. ఐరాసలో రష్యా రాయబారి వాసిలీ నెంబంజియన్ స్పందిస్తూ అమెరికా తీసుకొచ్చిన తీర్మానం మురికి ఉద్దేశంతోను, రాజకీయంతోనూ కూడినదని విమర్శించారు.

# పోరాడి ఓడిన ముంబై



ఐపిఎల్‌లో భాగంగా శనివారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ పది పరుగుల తేడాతో విజయం సాధించింది. మరోవైపు ముంబై ఆడిన తొమ్మిది మ్యాచుల్లో ఆరో ఓటమిని చవిచూసింది. ఈ పరాజయంతో ముంబై ప్లేఆఫ్ అవకాశాలు మరింత క్లిష్టంగా మారాయి. ఇక ఢిల్లీ ఐదో గెలుపుతో ప్లేఆఫ్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 257 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. తర్వాత క్లిష్టమైన లక్షంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబై నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసి స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. భారీ లక్షంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబైకి ఆశించిన స్థాయిలో శుభారంభం లభించలేదు. ఓపెనర్ రోహిత్ శర్మ ఒక ఫోర్‌తో 8 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ 4 ఫోర్లతో 20 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వన్‌డౌన్‌లో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ 13 బంతుల్లో 26 పరుగులు చేసి వెనుదిరిగాడు. దీంతో ముంబై 65పరుగుల వద్ద మూడో వికెట్‌ను కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. ఈ దశలో ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను తిలక్ వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్య తమపై వేసుకున్నారు. ఇద్దరు ప్రత్యర్థి జట్టు బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన హార్దిక్ 24 బంతుల్లో 3 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 46 పరుగులు చేసి ఔటయ్యాడు. తర్వాత వచ్చిన నెహాల్ వధెరా (4) విఫలమయ్యాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ 4 ఫోర్లు, మూడు సిక్సర్లతో 46 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ధాటిగా ఆడిన టిమ్ డేవిడ్ 17 బంతుల్లో మూడు సిక్సర్లు, రెండు బౌండరీలతో 37 పరుగులు చేసినా ఫలితం లేకుండా పోయింది.

**జాక్ ఫ్రెజర్ మెరుపులు..**

అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఓపెనర్ జాక్ ఫ్రెజర్ మెక్‌గుర్క్, అభిషేక్ పొరెల్‌లు శుభారంభం అందించారు. పొరెల్ సమన్వయంతో ఆడగా ఫ్రెజర్ మెరుపులు మెరిపించాడు. ముంబై బౌలర్లను హడలెత్తించిన ఫ్రెజర్ స్కోరును పరిగెత్తించాడు. చెలరేగి ఆడిన ఫ్రెజర్ 27 బంతుల్లోనే 11 ఫోర్లు, ఆరు సిక్సర్లతో 84 పరుగులు సాధించాడు. అభిషేక్ పొరెట్ 27 బంతుల్లో 36 పరుగులు చేశాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన హోప్ 17 బంతుల్లోనే ఐదు సిక్సర్లతో 41 పరుగులు సాధించాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అలరించిన రిషబ్ 29 పరుగులు చేశాడు. ఇక చివర్లో ట్రిస్టన్ స్టబర్స్ విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగి పోయాడు. దూకుడుగా ఆడిన స్టబ్స్ 25 బంతుల్లోనే ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో 48 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో ఢిల్లీ స్కోరు 257 పరుగులకు చేరింది.

# బీజేపీ దేశానికి, రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు..

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య**

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ దేశానికి, రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. హన్మకొండ కనకదుర్గ కాలనీలోని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ... దేశ భవిష్యత్తుకు 2024 పార్లమెంట్ ఎన్నికలు కీలకమని బీజేపీని ఓడిస్తేనే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందని, తెలంగాణ ప్రశాంతంగా ఉండటం ఇష్టం లేని బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని తహతహలాడుతుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ముస్లిం లీగ్ మేనిఫెస్టోగా పెర్కొంటున్నారు. కానీ మా మేనిఫెస్టో పంచ న్యాయ్ ద్వారా అణగారిన వర్గాల సంక్షేమం గురించి అలోచిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పరోక్షంగా ఎత్తివేసే కుట్ర చేస్తోంది. బీజేపీ కుట్రల పట్ల భారతదేశ ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తమవ్వాలన్నారు. భారత సమగ్ర అభివృద్ధికి బీజేపీ పాలనలో చెప్పుకో దగ్గ ఒక్క పని చేయలేదు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు మోదీ కట్టబెడుతున్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 7 నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికను మీ ముందు పెట్టబోతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయనే తెలంగాణ ప్రజలకు జవాబు దారి. గత ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలకు ఆయనే సమాధానం చెప్పాలి. కాళేశ్వరం బ్యారేజ్ లో పిల్లర్లు కుంగిపోవడానికి కేసిఆరే బాధ్యత వహించాలి. ఆయన అక్కడ కుర్చీ వేసుకొని నీళ్ళు వదిలితే కుర్చీతో పాటు





ఆయన కూడా కొట్టుకుపోతారని, ఫోన్ ట్యాపింగ్ కామన్ అన్న కేసిఆర్ అధికారులను బలి చేశారు. తన సామాజిక వర్గానికి చెందిన అధికారులను ఇరికించారని ఆరోపించారు. కేసిఆర్ ప్రమేయం లేకుండానే వాళ్ళు ఫోన్ ట్యాపింగ్ చేశారా..?హరీశ్ రావు రాజీనామా డ్రామా, ఆయన పక్కా డ్రామా మాస్టర్. పీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాల్ కు కట్టుబడి ఉన్నారు. నా వద్ద వందల కోట్లు ఉన్నది నిజమైతే నాపై ఈడీ, ఇన్కమ్ ట్యాక్స్ సోదాలు ఎందుకు చేయడం లేదని సవాల్ విసిరారు. బీజేపీ దుర్మార్గపు రాజకీయలను అడ్డుకోవడం ఒక్కకాంగ్రెస్ తోనే సాధ్యం. మే13న కాంగ్రెస్ కు ఓటు వేసి బీజేపీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
28-04-2024



- కుదిరిన సంధి ఇకనుండి సిపిఐ (ఎం), కాంగ్రెస్ భాయి భాయ్
- ఎన్నికల సమరంలో మిగిలింది మూడు ప్రధాన పార్టీ అభ్యర్థులేనా?
- బిజెపి, బీఆర్ఎస్‌లో మండల కమిషన్ కులాల వారీగా ఆధిపత్య పోరు?
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేని బీజేపీ అభ్యర్థి కుల సమీ కరణాలతో సీనియర్ల మద్దతు పొందగలరా?
- బిఆర్ఎస్ అభ్యర్థి నేపథ్యం కుల సమీకరణాలే.. నియోజకవర్గాల వారిగా క్యాడర్ సమీకరణాలు జరిగేనా?

# అభ్యర్థుల అనుచరుల మధ్య

# అధిపత్య పోరు...



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి (ప్రత్యేక కథనం)

పార్లమెంట్ అభ్యర్థుల ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధమైంది. నామినేషన్ల పర్వం ముగిసింది మరో 24 గంటల్లో నామినేషన్ల ఉపసంహరణ సమయం ముగియగానే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు, ఎన్నికల కమిషన్ చే గుర్తింపు పొందిన చిన్నా చిట్కా రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉండనున్నారు. సిపిఐఎం పార్టీ గత పక్షం రోజులుగా ఎన్నికల బరిలో ఉంటామని ముమ్మరంగా ప్రచార ఆర్భాటాలను ప్రదర్శించిది. ఒక్కసారిగా వారి అగ్ర నాయకత్వం శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరుపుకొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ఇండియా కూటమి సభ్యులైన సిపిఐ తో పాటు తాము కూడా సమర్థిస్తామని ప్రకటించి చరిత్ర సృష్టించారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి తమ పార్టీ మైనార్టీ అభ్యర్థిని బరిలో దింపి ప్రచార రథాలపై ముమ్మరంగా జరిపిన ప్రచారం ప్రచారంగానే మిగిలిపోనున్నది? ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలలో బరిలో ఉన్న అభ్యర్థుల గెలుపులను శాసించే శక్తి కలిగి ఉన్న మైనార్టీ వర్గాలు, ముదిరాజులు ఇతర వెనుకబడిన జాతి వర్గాలను ప్రధాన పార్టీల అభ్యర్థులు కరివేపాకుల చూస్తున్నట్లు విధిమౌతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నాటి నుండి ప్రధాన రాజకీయ పార్టీలు జరుపుతున్న నియోజకవర్గాల వారి సమావేశాలు, ముఖ్య కార్యకర్త సమావేశాల సరళిని చూసినట్లయితే మైనార్టీ వర్గాల సీనియర్ నాయకులతో ఏ ఒక్క రాజకీయ పార్టీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించిన దాఖలాలు కనుచూపుమేరలో లేవని రాజకీయ వర్గాలలో చర్చ చోటు చేసుకుంటుంది . ముదిరాజులు, మత్స్య కార్మిక సంఘాల నాయకులతో కూడా సమాలోచనలు జరిపినట్లు దాఖలా లేవని వారే ప్రకటించు కోవడం విశేషం. ఈ నేపథ్యంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కోటీశ్వరులను రంగంలో దింపింది. భారతీయ జనతా పార్టీ ముందస్తుగానే మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పేరును ప్రకటించి బీసీ కార్డును విసిరింది. భారతీయ జనతా పార్టీకి ప్రముఖ అనుబంధ సంఘాలు దేశవ్యాప్తంగా బలమైన పునాదులు కలిగిన ఆర్ఎస్ఎస్ వాసుదేవ కుటుంబ సభ్యులైన భారతీయ కిసాన్ భారతీయ మజ్దూర్ సంఘ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శిక్ష భారతి విశ్వహిందు పరిషత్, హిందూ స్వయం సేవక్ సంఘ, స్వదేశీ జాగరణ సంఘ్, సర్వ శ్రీ శిశు మందిర్, విద్యా భారతి, వన వాసి కళ్యాణ్ ఆశ్రమం, ముస్లిం రాష్ట్రీయ మంచ్, బజరంగ్ దళ్, విశ్వసంవాద్ కేంద్రం, రాష్ట్రీయ సిక్కు సంఘ్,సాధు సంత్, వంటి ప్రముఖ సంస్థలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి సమర్ధించుతాయి. అయితే టిఆర్ఎస్ ఉద్యమ స్ఫూర్తితో టిఆర్ఎస్ టికెట్ పై ఎంపీ అయిన అనంతరం అదే నేపథ్యంతో కాంగ్రెస్ అభ్యర్థి పై ఓడిపోయి గత సంవత్సరం క్రితం బిజెపిలో చేరిన ఆయనకు ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేదనన్నది నగ్నసత్యం. అయితే తన సామాజిక వర్గాలకు చెందిన నాయకుల ఆదిపత్యం కనిపించడంతో గ్రూపు రాజకీయాలకు తావిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకత్వం తో పాటు క్షేత్రస్థాయిలో కరిగి ఉన్న బిజెపి వాసుదేవ కుటుంబ నాయకత్వంతో అంతగా తత్సంబంధాలు లేకపోవడంతో బిజెపి క్షేత్రస్థాయి నాయకత్వం అసంతృప్తి తో ఉన్నట్లు కనిపిస్తుందని సేఫలాజిస్టులో అభిప్రాయపడుతున్నారు.

కేవలం తన సామాజిక వర్గాలతో ఏడు నియోజకవర్గాలలో రాజకీయాలు నిర్వహిస్తే మిగతా కుల సంఘాలు పార్టీ క్యాడర్ ఏం ఆలోచించాలని ప్రముఖులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయంపై అధిష్టానం ఒక నిర్ణయం తీసుకోవాలని సీనియర్ బిజెపి నాయకులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ఉద్యమ పార్టీగా పేరు తెచ్చుకున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ కూడా కాంగ్రెస్ నేపథ్యంతో టిఆర్ఎస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్న వ్యక్తి. పార్టీ అధినేత కేసిఆర్ అతని పేరు ప్రకటించిన నాటి నుండి కుల సమీకరణాలు జోరందుకున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి తమ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్యను గొల్ల కుర్మా సామాజిక వర్గంతో పాటు కాంగ్రెస్ క్యాడర్ విశేష కృషిచేసి ఆలేరు ఎమ్మెల్యేగా అతని గెలిపించుకొని చరిత్ర సృష్టించారు. ఈ నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాలలో రెండు లక్షల పైచిలుకు ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు. అయితే టిఆర్ఎస్ అభ్యర్థి కూడా నిర్వహించు ప్రచార కార్యక్రమాలలో కూడా అతని సామాజిక వర్గ నాయకులే పెత్తనం చెలాయిస్తున్నారన్న వాదన వెలుగు చూస్తుంది. అతను కూడా క్షేత్రస్థాయిలో కలిగి ఉన్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ప్రముఖ సీనియర్ నాయకులు, ఓటు బ్యాంకు ను సమీకరింపజేసే నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో కలిగి ఉన్న ఓటు బ్యాంకును కదిలింప చేయడంలో ప్రస్తుతానికి సఫ్లికృతం కాలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో తమ గురించి రాస్తే పేపర్లు ఎవరు చదువుతారన్న భావనతో ఉన్న టిఆర్ఎస్ అభ్యర్థి తన వాయిస్‌ను ప్రజల్లో తీసుకపోవాల్సిన బాధ్యత పత్రికలు సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తదితర ప్రసారాల మాధ్యమాల ద్వారానే కదా అన్న భావన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండు మార్లు పదవి బాధ్యతలు చేపట్టిన సీనియర్ నాయకులలో ఇటువంటి భావన కలగటం విడ్డూరంగా ఉందని రాజకీయ విమర్శకులు భావిస్తున్నారు. ధనం మూలం జగత్తు అన్న భావనలో ఉన్న రాజకీయ నాయకులు ప్రచార మాధ్యమాలు కూడా ఒక భాగమేఅన్న భావనలో ఉండాలని ప్రముఖులు హితవుపలుకుతున్నారు. ఇక ప్రధాన ప్రతిపక్షమైన జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి వ్యవహరిస్తున్న రాజకీయ శైలి పరిశీలించినట్లయితే, ముఖ్యమంత్రి కె రేవంత్ రెడ్డి చొరవతో టికెట్ సంపాదించిన శ్యామల, ముందుగా ఉమ్మడి నిలవడం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో పరిచయ కార్యక్రమాలు నిర్వహించుకొని, అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే తన గెలుపుకు శ్రీకారం చుట్టుతారఎన్న భావనతో ఆయన ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. భువనగిరి లో జరిగిన రేవంత్ రెడ్డి రోడ్ షో కార్నర్ మీటింగ్‌లో కోమటిరెడ్డి బ్రదర్స్ తన కుడి ఎడమ భుజాలుగా గ్లాసించిన సీఎం ప్రకటనతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచార కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్నారు. అయితే పార్టీలో నెలకొని ఉన్న అంతర్గత గ్రూప్ తగాదాలను, విభేదాలను పరిష్కరించడంలో అధినాయకత్వం ఎటువంటి చొరవ తీసుకోవడం లేదన్న ప్రచారం అంతర్గతంగా కొనసాగుతుంది. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో మనస్ఫూర్తిగా పాల్గొనడం లేదన్నది నగ్న సత్యం. కొందరు కొందరు ఎమ్మెల్యేలు వారిదైన శైలిలో తూతూ మంత్రంగా సీనియర్ నాయకత్వాన్ని వదిలి పైకి కనిపించే జూనియర్ నాయకత్వంతో అంటగాటడంలో పైకి కనిపించని విభేదాలు ఎప్పుడు సముద్రపు అలలై పైకి లేస్తాయో అన్న అనుమానంతో విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ప్రధాన రాజకీయ అభ్యర్థులతో పాటు దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ గుర్తించిన 24 పార్టీ అభ్యర్థులు, 26 స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండగా. మరో 10 మంది అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. ఏది ఏమైనా రానున్న 17 రోజులలో ఎన్నికల సర్వేలో ఎన్ని వింతలు విడ్డూరాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సిందే.

## రైతుబంధు రేవంత్ అబ్బ జాగీరా..?..

(మొదటి పేజీ తరువాయి)..

పోతున్నదని, రాత్రి బావులకాడికి పోవుడు, తేళ్లు, పాములు కుట్టు డు మళ్లీ మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 225 మంది రైతులు చనిపోయారని, కొందరు ఆత్మహత్య చేసుకుంటే, మరికొందరు కరెంటు షాక్‌తో, ఇం కొందరు పొలం వద్ద పాముకాటుకు గురై చనిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు 24 గంటల కరెంటు ఇస్తున్నట్టు చెప్తున్నారని మండిపడ్డారు.

పంట కొనుగోళ్లకు దిక్కేలేదు : 'రైతుబంధు అందరికీ వచ్చిందా?' అని ప్రజలను ఉద్దేశించి కేసీఆర్ ప్రశ్నించారు. దీనికి వారు రాలేదని చెప్పడంతో 'అయ్యా ముఖ్యమంత్రీ.. ఇదీ ప్రజల భాష' అని చెప్పారు. తాను ప్రజల మధ్యన నిల్చొని మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్లకు రూ. 2,500 వచ్చాయా? రూ. 2 లక్షల రుణమాఫీ అయిందా? కల్యాణలక్ష్మి తులం బంగారం వచ్చిందా? ఆడపిల్లలకు స్కూటీలు వచ్చాయా? వరికి రూ. 500బోనస్ వచ్చిందా? అని ప్రజలను ప్రశ్నించగా, వారు 'రాలేదు రాలేదు' అని సమాధానం ఇచ్చారు.

మళ్లీ బోర్లు.. నీటి ట్యాంకర్లు : తమ పాలనలో మిషన్ భగీరథ పథకం పెట్టి ప్రతి ఇంటికీ నీళు ఇచ్చి, మున్సిపాలిటీల్లో రూపాయికే కనెక్షన్ ఇచ్చి, ప్రతి పేదవాడి ఇంట్లో నల్లా ఫ్రీగా పెట్టి తాగునీటిని సరఫరా చేశామని కేసీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు బోర్లు, నీళ్ల ట్యాంకర్లు ఎందుకొస్తున్నాయని ప్రశ్నించారు.

రైతుబంధు డబ్బులు నీ అబ్బ జాగిరా? : రైతుబంధును 5 ఎకరాల వరకే ఇస్తామని అంటున్నారని, మరి ఆరెకరాల రైతులు, 9–10 ఎకరాలున్న రైతులు ఏం పాపం చేశారని కేసీఆర్ ప్రశ్నించారు. 10–15 ఎకరాల రైతులకన్నా ఇవ్వాలి కదా.. అని కేసీఆర్ అనగానే 'ఇవ్వాలి.. ఇవ్వాలి' అని జనం నినాదాలు చేశారు. రైతుబంధు ఇస్తే వాళ్ల అయ్య జాగీరేమన్నా పోతుందా? అని నిలదీశారు. ప్రజల సొమ్మును వారికే ఖర్చు చేయాలని వివరించారు. ప్రభుత్వాల సహకారం లేకుండా వ్యవసాయం జరగదనే దేశంలో ఎన్నడూ లేని విధంగా రైతుబంధును సృష్టించినట్టు తెలిపారు. తమ హయాంలో రైతుబంధు డబ్బు లు ఠంచన్‌గా పడేవని, ఎక్కడున్నా సెల్‌ఫోన్లు టింగుటింగుమని మోగేవని చెప్పారు.

యువకులు గ్రామాల్లో చర్చ పెట్టాలి

'ఈ దేశం, రాష్ట్రం యువకులది. మీరు ఆలోచన చేయాలి. ఒక గాడ్పులో కొట్టుకొని పోవద్దు. ఈ రాష్ట్రం శాశ్వతం. మీ భవిష్యత్తు శాశ్వతం. మన బతుకులు నిలవాలంటే బీఆర్ఎస్ గెలువాలి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. 'యువకులు ఆలోచించాలి. ఉన్మాదంలో పడిపోవద్దు. నరేంద్రమోదీ గాయి గత్తర కావా లో? మన బతుకులు కావాలో? మన పంట లు కావాలో? మన పొలాలు బాగుండాలో? మీరే ఆలోచన చేయండి. ఊరికే నినాదం చెప్పడం కాదు. మీ గ్రామాల్లో చర్చ పెట్టండి' అని యువకులకు, బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'మన కోసం తండ్లాడే బీఆర్ఎస్‌ను కాపాడదామా? మన బతుకుల్ని ఆగం చేసేవారిని కాపాడదామా? అని చర్చ పెట్టాలి. ఈ మాటలు చెప్పి గ్రామ గ్రామాన ప్రతి చెల్లికి, తల్లికి దండం పెట్టి ఓటు అడగండి. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మన హక్కులను కాపాడుకుందాం. అన్ని సాధించుకుందాం' అని కేసీఆర్ ఆకాంక్షించారు.

ముస్లిం సోదరులు ఆలోచించాలి

తెలంగాణ సెక్యులర్ రాష్ట్రమని, తాము అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. ఇమాములను ఆదుకున్నామని తెలిపారు.ముస్లిం బిడ్డల కోసం ప్రత్యేకంగా గురుకులాలు పెట్టామని, మహిళలకు సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని గుర్తుచేశారు. నాగర్‌కర్నూలు బరిలో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చదువుకున్నవాడని, మంచి వ్యక్తని కితాబిచ్చారు. ముస్లిం సోదరులు సైతం ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## లోపాయికారీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)..

బిడ్డ కవిత బెయిల్ కోసం బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారు. తన బిడ్డ కోసం జహీరాబాద్ స్థానాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారు. జహీరాబాద్‌లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించే కుతంత్రంలో మెదక్‌లో గాలి అనిల్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాల్సి ఉండగా జహీరాబాద్‌లో ఇచ్చి గాలికి వదిలేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించేందుకు 60 ఏళ్లుగా అనేక పోరాటాలు జరిగాయి. చివరకు సోనియమ్మ ప్రత్యేక



రాష్ట్రాన్ని ఇచ్చింది. కానీ రాష్ట్రంలో ఎవరికీ ఉద్యోగాలు రాకపోగా కేసీఆర్ కుటుంబానికి.. కొడుకు, కూతురు, అల్లుడుతో పాటు ఆయన బంధువులందరికీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రి పదవులు దక్కాయి. పదేళ్లుగా గడీల్లో తెలంగాణ తల్లిని బందీ చేశారు. గడీలను బద్ధలు కొట్టి తెలంగాణ తల్లికి విముక్తి కల్పించాం..' అని సీఎం చెప్పారు.

వైఎస్సార్ హయాంలో సంక్షేమ పథకాలు : 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాయి. అప్పట్లో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టడం జరిగింది. రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ ఇచ్చారు. పేదలకందరికీ ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారు. కానీ కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తానని చెప్పి ఎవరికీ కట్టించిన పాపాన పోలేదు..' అని రేవంత్ విమర్శించారు. 'సోనియాగాంధీ అభీష్టం మేరకు ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తాం. ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం..' అని తెలిపారు. ఆగస్టు 15 తర్వాత సిద్దిపేటకు శని వదిలిపోతుంది 'హరీశ్‌రావు మోసానికి ముసుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరించా. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్ధిపేటకు ఆయన శని వదిలిపోతుంది..' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'హరీశ్‌రావు ఈ మధ్యకాలంలో ఎప్పుడైనా అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లారా? రైతు రుణమాఫీతో పాటు మిగతా అంశాలను పేర్కొంటూ తన మామ చెప్పిన సీస పద్యమంతా రాజీనామా లేఖలో రాసుకొచ్చారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా చెల్లుతుందా? మళ్లీ చెప్తున్నా.. ఆగస్టు 15 లోపు రుణ మాఫీ చేస్తా. హరీశ్‌రావు రాజీనామా లేఖను రెడీగా పెట్టుకోవాలి. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? దానికి రూ.30 –రూ.40 వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?..' అని సీఎం ఎద్దేవా చేశారు. హరీశ్.. రాజీనామా లేఖ రెడీ పెట్టుకో.. హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరించా. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్ధిపేటకు ఆయన శని వదిలిపోతుంది. రైతు రుణమాఫీతో పాటు మిగతా అంశాలను పేర్కొంటూ తన మామ చెప్పిన సీస పద్యమంతా రాజీనామా లేఖలో రాసుకొచ్చారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా చెల్లుతుందా? మళ్లీ చెప్తున్నా.. ఆగస్టు 15 లోపు రుణ మాఫీ చేస్తా. హరీశ్‌రావు రాజీనామా లేఖను రెడీగా పెట్టుకోవాలి.

## రేవంత్‌రెడ్డివి ఆపదమొక్కులు

(మొదటి పేజీ తరువాయి)..

ప్రతి ఇంటికి నీళ్లు, బుల్లెట్ ట్రైన్లు, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి ఒక్కరి ఇళ్లు అని చాలా హామీలిచ్చిన మోడీ ఒక్కటి కూడా నెరవేర్చకుండా దేశ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మోడీ తెలంగాణ పుట్టుకను అవమానించారని, రాష్ట్రంపై ఎన్నో సార్లు విషం చిమ్మారని గుర్తు చేశారు.

బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కు : భారత రాష్ట్ర సమితికి 10 నుంచి –12 సీట్లు ఇవ్వాలని కెటిఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అప్పుడు కెసిఆరే రాష్ట్ర రాజకీయాలను శాసించి ప్రజలకు మంచి జరిగేలా చేస్తారని చెప్పారు. నరేంద్ర మోడీని ఇప్పుడు ఉత్తర భారత ప్రజలు కూడా తిరస్కరిస్తున్నారని, తమిళనాడు నాడు సహా చాలా రా ష్ట్రాల్లో ఎక్కడికక్కడ ప్రాంతీయ పార్టీలు నరేంద్ర మోడీని అడ్డుకుంటున్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో గెలవనియ్యవద్దంటూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కు మ్మక్కయ్యాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ బిజెపికి సహకరించేందుకే చాలా చోట్ల డమ్మీ అభ్యర్థులను పెట్టారని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల్లోని చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఆయా నియో జకవర్గాలతో సంబంధమే లేదని చెప్పారు. మల్కాజిగిరితో సంబంధమే లేని సునీత మహేందర్‌రెడ్డిని అక్కడ పోటీ నిలిపారని, రేవంత్ రెడ్డి బిజెపికి సహకరిస్తున్నాడనే దానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.

కడియంది మామూలు ద్రోహం కాదు : కెసిఆర్‌కు కడియం శ్రీహరి చేసిన ద్రోహం మామూలుది కాదు అని, ఆయన చర్య వరంగల్ ప్రజల మనసులను కూడా బా ధించిందని పేర్కొన్నారు. వరంగల్ గర్వకారణమైన కాకతీయ కళాతోరణాన్ని అధికారచిహ్నంలో నుంచి తీసేసిన రేవంత్ రెడ్డితో కలిసి నందుకు కడియం శ్రీహరి వరంగల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. వరంగల్‌లో కడియం శ్రీహరి, ఆయన కూతురు మూడవ స్థానానికి పడిపోయారని అన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి వచ్చి ప్రచారం చేసినా సరే కడియం శ్రీహరి మూడో స్థానం దాటి ముందుకు రాలేరని పేర్కొన్నారు.

### మల్కాజిగిరిలో కచ్చితంగా గెలిచేది బిఆర్ఎస్సే

మల్కాజిగిరిలో కచ్చితంగా గెలిచేది బిఆర్ఎస్సే.. అది ఈటల రాజేందర్‌కు కూడా తెలుసు అని కెటిఆర్ అన్నారు. మల్లారెడ్డి రాజకీయ అనుభవంతో వ్యూహంతోనే ఆ కామెంట్ చేశారని, ఈటెల రాజేందర్‌ను మునగ చెట్టు ఎక్కిచ్చి తన రాజకీయ అనుభవాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. మల్లారెడ్డి అన్న మాట అంతరార్థం తెల్వక కొంతమంది ఆగమావుతున్నారని చెప్పారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీ నుంచి వెళ్లిపోయినా సరే శ్రేణులు అంతా వెళ్లడం అసాధ్యమని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌లోనే తనకు గౌరవం ఉండేదని పార్టీ మారిన తర్వాత ఈటల రాజేందర్ చెప్పిన మాటను గుర్తుంచుకోవాలని అన్నారు.

కోపంగా అనేక సామాజిక వర్గాలు : రాష్ట్రంలో 10– నుంచి 12 ఎంపి స్థానాలు సాధిస్తే కేంద్రంలో రానున్న ప్రభుత్వంలో కీలకపాత్ర వహించే అవకాశం ఉం టుందని కెటిఆర్ చెప్పారు. ఎన్‌డిఎ, ఇండియా కూటమిలో లేకుండా కూడా సుమారు 13 పార్టీలు బయట ఉన్నాయని తెలిపారు. ఎన్నికల తర్వాత ఉచిత బస్సు కార్యక్రమం రద్దు అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయకుంటే దాన్ని రద్దు చేస్తామని సిఎం ప్రజలను బెదిరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో బస్సులు నడిపే పరిస్థితి లేకుండా మారిందని చెప్పారు. సమాజంలో ఉన్న అనేక సామాజిక వర్గాల ప్రజలు రేవంత్ రెడ్డి పైన కోపంగా ఉన్నారని, మాదిగ సామాజిక వర్గంతో పాటు మంత్రి పదవి దక్కని ముదిరాజ్ సోదరులు ఎంపీ సీటు దక్కని గౌడ, యాదవ సోదరులు రేవంత్‌ను ఓడించాలని భావిస్తున్నారని అన్నారు. రంజాన్ పండుగకు కూడా స్పందించని రేవంత్ తీరుపైన మైనార్టీలు కోపంగా ఉన్నారని పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066